Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సంపుటి :1 సంచిక: 119 హైదరాబాద్ గురువారం 11 -01 - 2024 పేజీలు: 8 రూ.4/-


Vindhya Health Care
Speciality Clinics & Laser Eye Hospital
Is CATARACT Blurring Your Vision ?
VISIT US TODAY!
Surgery Time is 10 Minutes or Less
Book Your Appointment
LANDLINE NO: 040-79636241,
MOBILE : 9160854747
#13-94, 95, BESIDE JAAGRUTHI COLLEGE, MALAKAJGIRI, HYDERABAD.
DR. NAVANEETH SERVEY
Cataract and Lasik Surgeon , Medical Retina Specialist
DR. TEJESWINI NESE
M.B.B.S . (OSM), M.S.OBG (GANDHI)
Gynaecologist, Obstetrician and Fertility Specialist
DR. RAHULKURAGANTI
Orthopedic Surgeon

రెవెన్యూ శాఖలో ఎవరు

ఆ చీకటి అధికారి ఎవరు ?

- ప్రతి మూడు రోజులకు ఒకసారి గుడ్లు,మాంసం,స్వీట్లు పలు అధికారుల కార్యక్రమాలకు కోసం పూల బొకేలు, శాలువాలు అందిస్తున్న ఆ అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ)ఎవరు.....? - అసెంబ్లీ ఎన్నికల సమయంలో పగలు, రాత్రి విధులు నిర్వహించిన పక్క మండలాల ఉద్యోగులకు కూడా సరిగా భోజనం పెట్టించలేని ఆ అధికారులు ఎవరు.....? - గత కొద్ది రోజుల క్రితం సస్పెండ్ ఆర్డర్ ఇస్తే కలెక్టర్ కాళ్ళు మొక్కి మరలా తిరిగి అదే రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న ఆ ఉద్యోగి ఎవరు.....?
- రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఉద్యోగులను చివాట్లు పెట్టి,తన దురుసు ప్రవర్తనతో ప్రవర్తిస్తున్న అధికారి తీరుతో ఉద్యోగుల్లో గుబులా.....?

తెలంగాణ వీణ/మహబూబాబాద్ బ్యూరో: మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఓ అధికారి తన మాట వినని ఉద్యోగులపై అక్కస్సు వెల్లగక్కుతూ తనకు నచ్చిన వారు,వారి సంతకం (ఇన్షల్)వేసి,ఫైల్స్ పట్టుకొస్తే వాటిపై మాత్రమే సంతకాలు పెట్టుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ముందు కొంతమంది అధికారులను తన మాట వినకపోవడంతో ఇతర కార్యాలయాలకు బదిలీ చేయించినట్లు సమాచారం. ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలుగా ఇదే కార్యాలయంలో తిష్ట వేసి పోస్టింగ్ చేస్తున్న ఆ అధికారి ఎవరు.....? ఈ కార్యాలయంలో ఏ విషయమైన ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి ఫైల్ పై వెంటనే సంతకం పెట్టడానికి తీసుకెళ్తున్న ఆ ఉద్యోగి ఎవరు.....?రెవిన్యూ కార్యాలయంలో చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆ అధికారి ఏ ఇతర చిన్న ఉద్యోగి ఏ ఫైల్ పట్టుకెళ్ళినా కూడా క్షుణ్ణంగా పరిశీలించి సంతకం పెడతాలే అంటూ సమాధానం చెప్పి తిప్పి పంపిన సంఘటనలు

వివరాలు 2లో

సీట్ల సర్దుబాటు చర్చలు

త్వరలోనే కొలిక్కి...

- ఇండియా కూటమి నేతలతో ఖర్గే సంప్రదింపులు

తెలంగాణ వీణ/న్యూఢిల్లీ: ప్రతిపక్ష కూటమిలో మరింత సమన్వయం సాధించేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చర్చలుసంప్రదింపులు జరుపుతున్నట్లు కాంగ్రెస్ వెల్లడించింది. వివిధ ప్రతిపక్ష పార్టీలతో సీట్ల సంపకం చర్చలను కాంగ్రెస్ ఇటీవలే ప్రారంభించింది. ప్రతిపక్ష ఇండియా కూటమికి త్వరలోనే కన్వీనర్‌ను ప్రకటించనున్నట్లు కూటమి గతంలోనే ప్రకటించింది. కన్వీనర్ పదవికి బీహార్ ముఖ్యమంత్రి, జెడియు అధ్యక్షుడు నితీశ్ కుమార్ పేరు ప్రధానంగా చక్కర్లు కొడుతోంది.2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి జతకట్టిన 28 పార్టీల ఇండియా కూటమికి ఒక కార్యాలయం ఉండాలని, అదే విధంగా ఒక అధికార ప్రతినిధి ఉండాలన్న డిమాండ్లు కూడా ముందుకు వస్తున్నాయి. ప్రతిపక్ష కూటమి మధ్య మరింత సన్నిహిత సమన్వయం ఉండేలా చూసేందుకు అవసరమైన స్వరూపం కోసం ఇండియా కూటమి నేతలతో ఖర్గే సంప్రదింపులు జరుపుగున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ తెలిపారు. నితీశ్ కుమార్‌తోసహా కూటమిలోని నాయకులందరితో ఖర్గే మాట్లాడారని,

వివరాలు 2లో

ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌కు

సిఎం రేవంత్‌కు ఆహ్వానం...

తెలంగాణ వీణ/హైదరాబాద్: తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ కు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. జనవరి 13 నుండి 15 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ఫెస్టివల్ జరగనున్న విషయాన్ని ప్రస్తావిస్తూ కైట్ ఫెస్టివల్ కోసం తెచ్చిన పలు కైట్స్‌ను సిఎంకు చూపించారు. ఈ మేరకు బుధవారం డా. బిఆర్. అంబేడ్కర్ సచివాలయంలో సిఎంను కలిసిన వారిలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీకి సినిమా ఇంకా మొదలు కాలే, ఆసలు సినిమా ముందుంది: కెటిఆర్

తెలంగాణ వీణ/హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. 420 హామీలు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి హాజరైన కెటిఆర్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. పది సంవత్సరాల పాటు కెసిఆర్ విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు మళ్లించారని చెప్పారు. గ్రామీణ ఆర్థిక పరిపుష్టికి కెసిఆర్ కష్టపడ్డంతగా దేశంలో ఎవరూ కష్టపడలేదని గుర్తుచేశారు. తెలంగాణను సత్వరంగా అభివృద్ధి చేయాలన్న తపనతో 99 శాతం సమయాన్ని పాలనకే కేటాయించారని పేర్కొన్నారు. పరిపాలన పైన పూర్తి దృష్టి కేంద్రీకరించి పార్టీకి కొంత సమయాన్ని తక్కువ కేటాయించాము. ఇలాంటి సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించుకొని పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు పోతామన్నారు. ప్రజలు మనతో ఉన్నారనే ధీమాలో ఎన్నికల దాకా ఉన్నామని వెల్లడించారు.ఓరుగల్లు అంటే ఉద్యమాల వీరగడ్డ. వరంగల్ జిల్లాలోనూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మన నేతలు ఓడిపోయారు. ఓరుగల్లు మన జయశంకర్ సార్ పుట్టిన నేల.. 2014 ,2019 లలో వరంగల్ ఎంపీ సీటును బీఆర్ఎస్ గెలిచింది. ఈ సారి కూడా వరంగల్ లో గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. ఇది ఎనిమిదో పార్లమెంట్ స్థానానికి సంబంధించిన సన్నాహక సమావేశం అన్న కెటిఆర్ ఈ సమావేశాల్లో పార్టీ బలోపేతానికి ఎన్నో సూచనలు వస్తున్నాయన్నారు. పార్టీ పరంగా లోపాలు సమీక్షించుకుంటాం.. పార్లమెంటు ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసుకుంటామని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పక్కనపెట్టి%ా% పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టి విజయం దిశగా పనిచేద్దాం. కార్యకర్తల్లో ఉత్సాహం యధావిధిగా ఉంది. ఇదే చైతన్యంతో పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మనల్ని ప్రజలు పూర్తిగా తిరస్కరించలేదనే విషయం మనం గుర్తుంచుకొని ముందుకు పోదామన్నారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదు.. 420 హామీలు.. ఇదే విషయాన్ని కార్యకర్తలు ప్రజలకు గుర్తు చేస్తూనే ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇద్దామనుకున్నాం, గవర్నర్ ప్రసంగం, శ్వేత పత్రాలతో బీఆర్ఎస్‌ను గత కెసిఆర్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీయే మొదలు పెట్టిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు మన మీద ఆకారణంగా నిందలు వేస్తె ఊరుకోము. అందుకే అసెంబ్లీ లో కాంగ్రెస్ ను గట్టిగా నిలదీశామని చెప్పుకొచ్చారు.కెసిఆర్ కరెంటు పరిస్థితి బాగు చేశారని చిన్న పిల్ల వాడిని అడిగినా చెబుతారు. కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి తప్పించుకోవాలని చూస్తే ప్రధాన ప్రతిపక్షంగా నిలదీస్తామని పేర్కొన్నారు. ప్రజలను వంచించాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి సినిమా ఇంకా మొదలు కాలేదు, ఆసలు సినిమా ముందుంది అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కెసిఆర్ తన రక్తాన్ని రంగరించారు.. చెమట ధార పోశారు. కాంగ్రెస్ 420 హామీల్లో ఇప్పటికే కొన్నింటి పైన తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వనే లేదని భట్టి అసెంబ్లీ వేదిగ్గా అబద్ధమాడారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని వాళ్ళ 420 హామీలతోనే ఎండగట్టాలన్నారు.ప్రజలకు మంచి చేసే అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ అక్కస్సుతో రద్దు చేస్తుంది. వాటిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంటున్నది, పేద గొంతుకలకు మనం అండగా ఉండాలని, సిఎం జిల్లాలు రద్దు చేస్తామని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు, జిల్లాలు రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. నెలరోజుల్లోనే కాంగ్రెస్ పాలన పై వ్యతిరేకత మొదలైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు పేద ప్రజలను నష్టపరిచాయి, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కెటిఆర్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.

మరిన్ని స్థానాలపై బిజెపి గురి

- 50 శాతానికి మించి ఓట్లు సాధించడమే లక్ష్యం
- 2024 లోక్‌సభ ఎన్నికలపై బిజెపి వ్యూహం

తెలంగాణ వీణ/న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయంతో పుంజుకున్న ఆత్మవిశ్వాసంతో ఉన్న భారతీయ జనతా పార్టీ 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 2024 లోక్‌సభ ఎన్నికలలో అధిక స్థానాలలో పోటీ చేసే అకకాశం ఉంది. ఈ నెలలోనో లేక వచ్చే నెలలోనో లోక్‌సభ అభ్యర్థుల పేర్లను ప్రకటించాలని బిజెపి ఆలోచిస్తున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి. మొదటి జాబితాలోనే ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా పేర్లను బిజెపి ప్రకటించే అవకాశం ఉంది.గత ఎన్నికల్లో కూడా ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పేర్లను మొదటి జాబితాలోనే బిజెపి ప్రకటించింది. 2019 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో గెలిచిన లేదా తృటిలో ఓటమి పాలైన 164 నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను మలి విడత జాబితాలో ప్రకటించే అవకాశం ఉంది. అంతేగాక అదనంగా మరి కొన్ని స్థానాలలో కూడా పోటీ చేసే విషయాన్ని బిజెపి తీవ్రంగా పరిశీలిస్తోంది. గత రెండేళ్లుగా ఈ క్లిష్టమైన సీట్లపైనే బిజెపి గురిపెట్టి పార్టీ బలోపేతానికి చురుకుగా కార్యకలాపాలను నిర్వహిస్తోంది.గత లోక్‌సభ ఎన్నికలలో బిజెపి 543 స్థానాలలో 436 స్థానాలలో పోటీ చేసింది. వీటిలో 303 పీట్లను గెలుచుకుని 133 స్థానాలలో ఓటమిపాలైంది. వీటితోపాటు మరో 31 ఇతర బలహీన నియోజకవర్గాలపై కూడా బిజెపి దృష్టి పెట్టింది. దీంతో మొత్తం 164 స్థానాలపై ఫోకస్ పెట్టిన బిజెపి వీటి బాధ్యతలను అమిత్‌షాతోసహా కొందరు కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులకు అప్పగించింది. ఈ నియోజకవర్గాలను సి, డి గ్రూపులుగా బిజెపి విభజించింది. మొత్తం 45 మంత్రులు ఒక్కొక్కరు రెండు నుంచి మూడు స్థానాలను చూస్తున్నారు. 2019 ఎన్నికలతో పోలిస్తే మిత్రపక్షాల సంఖ్య తగ్గిపోవడంతో మరికొన్ని రాష్ట్రాలలో కూడా పోటీ చేయాలని బిజెపి ఆలోచిస్తోంది.గత ఎన్నికలలో పంజాబ్‌లో శిరోమణి అకాలీ దళ్, బీహార్‌లో జెడియు, మహారాష్ట్రలో శివసేన, తమిళనాడులో ఎఐఎడిఎంకె, రాజస్థాన్‌లో ఆర్ఎల్‌పితో బిజెపి పొత్తు పెట్టుకుంది. దీంతో ఆ రాష్ట్రాలలో బిజెపి తక్కువ స్థానాలలో పోటీ చేయాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో ఉత్తర్ ప్రదేశ్‌లోని 16 స్థానాలలో బిజెపి ఓటమి పాలుకాగా వాటిలో 14 బలహీన స్థానాలను బిజెపి గుర్తించింది. మొదటి జాబితాలోనే రాయ బరేలి, మెయిన్‌పురి, బిజ్నోర్, సహరన్‌పూర్, సంభల్, మురాదాబాద్, ఘాజీపూర్, జాన్‌పూర్, రాంపూర్, ఆజంగఢ్, నగీనా, అమ్రోహా, అంబేద్కర్ నగర్, శ్రవస్టి, ఘోసి, నాల్‌గంజ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని బిజెపి యోచిస్తోంది.

చంద్రబాబుకు బెయిల్.. పండగ చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

తెలంగాణ వీణ/అమరావతి: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎపి మాజీ సిఎం చంద్రబాబు నాయుడికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బుధవారం భారీ ఊరట లభించింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. ఐఆర్ఆర్, మద్యం, ఉచిత ఇసుక కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఎపి హైకోర్టు జస్టిస్ టి. మల్లికార్జునరావు ముందస్తు బెయిల్ మంజూరు చేశారు. మద్యం కేసులో కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ శ్రీనరేష్ కు మందస్తు బెయిల్ ఇచ్చారు. దీంతో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకుంటున్నారు.

రజకుల ఆత్మీయ సమావేశం

- రజకుల అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని సజ్జల వెల్లడి

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు జిల్లా: రజకులు తమ తమ నియోజకవర్గాలలో వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం వల్ల జరిగిన లబ్దిని సమావేశాల ద్వారా వారి సంఘీయులకు తెలియచేయాలి. తాడేపల్లిలోని వైఎస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం రజకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఇందులో ముఖ్యఅతిధిగా సజ్జల పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య అధ్యక్షత వహించారు. సీఎం జగన్ బీసీలను ఆర్ధికంగా, సామాజికంగా, రాజకీయంగా అగ్రవర్ణాలతో పోటీ పడేలా చేసేందుకు తపన పడుతున్నారని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి అన్నారు.రాష్ట్రంలో వివిధ స్కీమ్‌లను పరిశీలిస్తే నాలుగున్నరేళ్ల కాలంలో 18 లక్షల రజక కుటుంబాలకు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో 5,600 కోట్ల రూపాయలు వేశామని సజ్జల తెలిపారు. నాన్ డీబీటీలను కూడా కలుపుకుంటే 17 వేల కోట్ల రూపాయలు రజక కుటుంబాలకు ఇచ్చామని అన్నారు. గతంలో రజకులకు చంద్రబాబు కేవలం ఐరన్ బాక్సులు ఇచ్చి మభ్యపెట్టాడని, బీసీల సమస్యల పరిష్కారం కోసం వెళ్తే అవమానించారని, మళ్లీ ఇప్పుడు మాత్రం జయహో బీసీ అంటూ సభలు పెట్టి ప్రగల్బాలు పలుకుతున్నారని సజ్జల విమర్శించారు. బీసీలు ముమ్మాటికి చంద్రబాబును నమ్మేస్థితిలో లేరని, గతంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, ఇప్పుడు సీఎం జగన్ రజకుల అభివృద్ధి కోసమే పథకాలు తీసుకువచ్చారని తెలిపారు.రజక కార్పొరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రజకుల అభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న కృషిని ప్రతి నియోజకవర్గానికి తీసుకువెళ్తానన్నారు.

రెవెన్యూ శాఖలో ఎవరు ఆ చీకటి అధికారి ఎవరు ?

(మొదటి పేజీ తరువాయి)

అనేకంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.గత నెల రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎలక్షన్ లలో ఉద్యోగులకు అదనపు విధులు నిర్వహించిన అనంతరం ప్రభుత్వం వీధులలో హాజరైన వారికి కేటాయించిన నిధులు 20వేల రూపాయలు వస్తే దాంట్లో 10 వేల రూపాయల మాత్రమే ఉద్యోగులకు చెల్లించి సంతకాలు పెట్టించుకుని మిగతా డబ్బులు ఆ అధికారి కాజేసినట్టుగా విశ్వసనీయ సమాచారం. కొంతమంది చిన్న స్థాయి ఉద్యోగులను కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ కు అడిగి మరి పై అధికారులు లేఖలు పెట్టిన కూడా ఉద్యోగులను పంపకపోవడం పై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా పై జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి తగు విచారణ చేపట్టి ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు తమ తోటి ఉద్యోగులతో వాపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం గత కొద్దీ రోజుల నుంచి ఈ కార్యాలయంలో ఆడిటింగ్ జరుగుతున్న సమయంలో ఉద్యోగులు,ఈ కార్యాలయం అధికారి గురించి ఉద్యోగులు డబ్బులూ ఖాజేసారనే సమాచారం బయటకు తెలుపుతారేమొనన్న భయంతో ఆ అధికారి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మహబూబాబాద్ జిల్లా మరియు మహబూబాబాద్ డివిజన్ కేంద్రంలో ప్రోటోకాల్ ప్రకారం,సాధారణంగా ఏ చిన్న కార్యక్రమానికైనా పూల బొకేలు,శాలువలు,స్వీట్లు పలు కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు తానే స్వయంగా డబ్బులు పెడుతూ ప్రతి వారంలో రెండు లేదా మూడు రోజులకు ఒకసారి ఓ అధికారికి గుడ్లు మాంసం,స్వీట్లు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు సరుకులు అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఆ రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) అధికారి ఎవరనేది మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ శాఖ అధికారులలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందా...? త్వరలో **తెలంగాణ వీణ** పత్రికలో వివరాలు వెల్లడి కానున్నాయి.

సీట్ల సర్దుబాటు చర్చలు త్వరలోనే కొలిక్కి...

(మొదటి పేజీ తరువాయి)

త్వరలోనే కూటమికి సంబంధించిన కీలక అంశాలై నిర్ణయాలు ఉంటాయని ఆయన చెప్పారు. కూటమిలోని అన్ని రాజకీయ పార్టీలతో జరుగుతున్న చర్చలు కొన్ని తుది దశలో ఉండగా కొన్ని ప్రాథమిక దశలోనే ఉన్నాయని ఆయన తెలిపారు.పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై చర్చలు ఒకటి రెండు రోజుల్లో జరుగుతాయని జైరాం రమేష్ తెలిపారు. సీట్ల పంపకంపై నాయకుల మధ్య స్పష్టత ఉందని ఆయన చెప్పారు. సీట్ల సర్దుబాట్లపై అన్ని పార్టీల మధ్య స్పష్టత వస్తోందని ఆయన వివరించారు. మిత్రపక్షాలను కలుపుకుని వెళ్లడానికి కాంగ్రెస్ నాయకత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం మహారాష్ట్రలో సీట్ల పంపకంపై శివసేన(యుబిటి), నేషనలిస్టు కాంగ్రెస్(శరద్ పవార్ వర్గం), ఉత్తర్ ప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీతో కాంగ్రెస్ ప్రాథమిక చర్చలు మంగళవారం జరిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఏర్పాటు చేసిన సీట్ల పంపకం కమిటీ కన్వీనర్ ముకుల్ వాస్నిక్ నివాసంలో ఈ చర్చలు జరిగాయి.ఈ చర్చలలో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, సల్మాన్ ఖుర్షీద్ కూడా పాల్గొన్నారు. సీట్ల పంపకంపై శరద్ పవార్ఎన్‌సిపి), ఉద్ధవ్ థాక్రే, ఖర్గే చర్చలు జరుగుఆయని, పవార్, థబ్రూక్రే జనవరి 14, 15 తేదీలలో సోనియా గాంధీతో భేటీ అవుతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఉత్తర్ ప్రదేశ్‌లో పొత్తులపై కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ మధ్య విడిగా చర్చలు జరిగాయి. ఇందులో రాంగోపాల్ యాదవ్, జావేది అలీ పాల్గొన్నారు.12న సమాజ్‌వాది పార్టీ, ఆప్ నాయకులతో మరోసారి చర్చలు జరుగా యని వర్గాలు తెలిపాయి. సీట్ల పంపకాలను ఖరారు చేయడానికి ఇండియా కూటమిలోని అన్ని భాగస్వామ్య పక్షాలతో రాష్ట్రాలకు సంబంధించి విడివిడిగా కాంగ్రెస్ చర్చలు జరుపుతోంది.

ఐక్యమత్యమే మహాబలం

- యాదవ జర్నలిస్టులు జట్టుగా ఉండి హక్కులు సాధించుకోవాలి - టివైజేయు రాష్ట్ర నాయకులు మేకల కృష్ణ శెట్టి హరి కృష్ణ



తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:ఐక్యమత్యమే మహాబలం అని.. యాదవ జర్నలిస్టులు జట్టుగా ఉండి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ యాదవ జర్నలిస్టు యూనియన్(టివైజేయు) రాష్ట్ర నాయకులు మేకల కృష్ణ శెట్టి హరి కృష్ణలు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ యాదవ జర్నలిస్టు యూనియన్(టివైజేయు) మొదటి మహాసభ జరిగింది. ఈ మహాసభకు సంఘం రాష్ట్ర కన్వీనర్ మేకల కృష్ణ, కో కన్వీనర్ శెట్టి హరి కృష్ణలు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువమంది యాదవ జర్నలిస్టులు పనిచేస్తున్నారని తెలిపారు. అయితే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు సంఘం అభివృద్ధి కొరకు ఐక్యతతో ముందుకు పోతే ఫలితాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రధాన సమస్యలను యాదవ జర్నలిస్టులు సంఘం నాయకులు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసుకోవాలన్నారు. యాదవ జర్నలిస్టులు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు తదితర సదుపాయాల కొరకు ప్రభుత్వంతో మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విభేదాలు సృష్టించుకోకుండా యాదవ జర్నలిస్టులు కలిసికట్టుగా ముందుకు పోతే అన్నింటా మనమే ఉంటామని స్పష్టం చేశారు. నూతన కమిటీ ఎన్నిక...తెలంగాణ యాదవ జర్నలిస్టు యూనియన్(టివైజేయు) మొదటి మహాసభ జరిగింది.నూతన కమిటీని సంఘం రాష్ట్ర కన్వీనర్ మేకల కృష్ణ, కో-కన్వీ నర్ శెట్టి హరి కృష్ణ ఆద్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా జునుమాల రమేష్, సలహా దారుడుగా మందా రాజేష్‌లను ఎన్నుకోగా జిల్లా కమిటీనీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడుగా మారుతి శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శిగా కాగితపు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా నాగేంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలమ రాజేందర్, ప్రచార కార్య దర్శిగా అదాబ్ శ్రీను, ఉపాదక్షులుగా రవీందర్, నంది రాజ్, డాక్టర్ గిరి బాబు, మేకల గోపి, మోహన్ రావు, సహాయ కార్య దర్శులుగా రాం చందర్, వెంకట్, సీతయ్య, తూము సత్యం, కమి టీ సభ్యులుగా పాపా రావు, నరేష్, కేశవ్, బి.నాగేశ్వరరావు, బట్టు మేకల చందు, సారిక లింగయ్యలను ఎన్నుకున్నారు.ఇదిలా ఉండగా మహాసభకు జిల్లా నుండి 60 మంది విలేఖర్లు హాజరయ్యారు.

రాముడు పేరుతో బిజెపి రాజకీయ డ్రామా..

- ఆర్.ఎస్.ఎస్ చెప్పు చేతల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం.. - పార్లమెంట్ లో ప్రతిపక్ష సభ్యులను గెంటివేసి కీలక బిల్లులు ఆమోదం.. - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ విమర్శ - అంగన్వాడిల సమస్యలు పరిష్కరించకపోతే వైసిపి పతనం ఖాయం.. - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హెచ్చరిక..

భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)
ఆంధ్రప్రదేశ్ కమిటీ

భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)
ఆంధ్రప్రదేశ్ కమిటీ

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: మూడు నెలలలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రాముడు పేరుతో కేంద్ర బిజెపి రాజకీయ డ్రామా ఆడుతోందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ తీవ్రంగా విమర్శించారు.రెండు రోజులపాటు ఏలూరులోని శ్రీ హొటల్ కన్వెన్షన్ హాలులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ, బి.వి. రాఘవులు విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడారు. పార్లమెంట్లో భద్రత కల్పించాలని ప్రతిపక్షాలు మాట్లాడుతుండగా కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రధానమంత్రి మోడీగానీ, హెూం మంత్రి అమిత్ షా గానీ పార్లమెంట్ భద్రతపై నోరు మెదపకపోవడం దారుణమని విమర్శించారు. దీనిపై నిలదీసిన ప్రతిపక్షాలను బయటకు గెంటివేసి కీలక బిల్లులు ఆమోదింప చేసుకుంటున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇది ఏ మాత్రం సరి కాదన్నారు. ప్రతిపక్షాల డిమాండ్లను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకపోవడం అప్రజాస్వామికమన్నారు. గుజరాత్ బిజెపి ప్రభుత్వం బల్కిస్ భానో నేరస్తులను ఏకపక్షంగా విడుదల చేసిందన్నారు. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సైతం తప్పు పట్టిందన్నారు. ప్రజలు వివిధ మతాలను విశ్వసిస్తారని కొంతమంది అయ్యప్ప ను, మరి కొంతమంది తిరుపతి వెంకటేశ్వర స్వామిని మరి కొంతమంది వారికి ఇష్టమైన మత విశ్వాసాలను నమ్ముతారని, ఇది లౌకిక రాజ్యమని అన్నారు. బిజెపి మాత్రం రాముడి నినాదంతో ముందుకు సాగుతూ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తోందని రాజకీయాలలోకి మతాన్ని తీసుకురవడం, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. జనవరి 22న అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట పేరుతో కేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్భాటం చేస్తోందని చెప్పారు. ఎవరైనా ఇల్లు పూర్తి అయిన తర్వాత గృహప్రవేశం చేస్తారని అయితే అందుకు విరుద్ధంగానే రామాలయం పూర్తి కాకుండానే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు బిజెపి కుటిల ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. నరేంద్ర మోడీకి రాముడిపై ఎటువంటి మర్యాద లేదని ప్రస్తుత పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని వివరించారు. దేశ అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు, వారి సమస్యలను పట్టించుకోకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే వైసీపీ ప్రభుత్వం పతనం ఖాయం: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హెచ్చరిక

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా సాగదీస్తే రాజకీయంగా వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమని అధికారాన్ని పళ్ళెం లో పెట్టి ప్రతిపక్షాలకు అప్పగించడమేనని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హెచ్చరించారు. కేంద్ర మోడీ ప్రభుత్వం తరహాలోనే రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణచివేసే చర్యలు చేపడుతూ ముందుకు సాగుతోందన్నారు. అంగన్వాడీల సమ్మె మొదలైన 26 రోజుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్మా చట్టం గుర్తు వచ్చిందని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ బెదిరింపులకు దిగుతూ ఎస్మా ప్రయోగించడానికి సిద్ధపడిందని చెప్పారు. తొలుత అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టారని తర్వాత సచివాలయ సిబ్బందితో నడపాలని చూసారని అనంతరం సిడిపిఓ లతో బెదిరించి లొంగదీసుకోవాలని ప్రయత్నాలు చేసి అంగన్వాడీలు వెనుకంజ వేయకపోవడంతో ఎస్మా ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు. సెలక్షన్ కమిటీల పేరుతో సంజాయిషీ నోటీసులు ఇచ్చి పది రోజులలో సమాధానం చెప్పకపోతే చర్యలు తీసుకుంటామంటూ బెదిరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి చర్చించే పద్ధతి లేదని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ ఇలాంటి చర్యలకు దిగుతోందన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జయలలిత ఎస్మా ప్రయోగించగా తరువాత ఆమె ప్రభుత్వాన్ని జనం సాగనంపారని చెప్పారు. అనుచివేత చర్యలు మంచివి కావని చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొంతమంది రాజకీయం చేస్తున్నారంటూ ప్రభుత్వం చెబుతోందని ఎదురు దాడి చేస్తోందని అయితే రాజకీయాలలో ఇది సహజమని చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉద్యమాలకు మద్దతు ఇచ్చారని, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆందోళనలకు చంద్రబాబు మద్దతు ఇచ్చారని, ఇది సహజంగా జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాజకీయ నాయకులు అంగన్వాడీ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనలేదని మద్దతు ప్రకటించారని చెప్పారు. రాజకీయపక్షాల సహాయం తీసుకుని తక్షణం సమస్యలు పరిష్కరించాలని, సిపిఎం ని అడిగితే చేతనైన సహాయం చేస్తామన్నారు.నచ్చితే అమలు చేయవచ్చునన్నారు. లేకపోతే ట్రేడ్ యూనియన్లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తే ప్రభుత్వానికే మంచిదని హితవు పలికారు. లేదంటే రాజకీయ పార్టీలుగా ప్రత్యక్ష పోరాటాల్లోకి దిగుతామని హెచ్చరించారు. కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తూ మీడియా గొంతు నొక్కే చట్టం తెచ్చిందని తెలిపారు. ఇటీవల విడుదల చేసిన చట్ట నిబంధనలు చూస్తే చాలా కఠినంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి అమలులోకి వస్తే మీడియాకి స్వతంత్రత ఉండదన్నారు. మీడియాను కూడా ఉగ్రవాద చట్ట పరిధిలోకి తీసుకువచ్చి నియంత్రించే విధంగా కేంద్ర చర్యలు ఉన్నాయని చెప్పారు. న్యూస్ క్లిక్, పలు పోర్టల్ విషయంలో జర్నలిస్టులను వేధిస్తున్నారని దీన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. వాక్ స్వాతంత్ర్యం లాగానే పత్రికా స్వాతంత్ర్యం ఉండాలన్నారు. వెంటనే నిబంధనలు వెనక్కి తీసుకోవాలని మీడియా సంఘాలతో చర్చించి నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి పాల్గొన్నారు.

మిని జాబ్ ఫెయిర్

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో టి.టి.డి.సీ ఆఫీస్, సత్రంపడు నందు 11-01-2023 (గురువారం) మిని జాబ్ ఫెయర్ నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, డా. ఆర్. విజయ రాజు తెలిపారు. ఈ మిని జాబ్ ఫెయిర్ నందు, హెట్రో లాబ్స్, ఇన్నోవసోర్స్, పే.టి.యం కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటారని, అలాగే సుమారు 150 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మిని జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం.. వయసు గల వారు అర్హులని తెలియజేశారు. ఇతర వివరాలకు 8978524022, 8919608183 ను (9988853335 – టోల్ ఫ్రీ) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా మరియు సర్టిఫికెట్స్ నకలతో హాజరు కావాలన్నారు.

ఇజ్రాయియేలు దేశంలో జాబ్స్

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: ప్రస్తుత కాలంలో,భవన నిర్మాణ రంగంలో నిరుద్యోగ యువత కోసం ఇజ్రాయేల్ దేశంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకొని యువతకోసం విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించిదని ఎపిఎస్ఎస్ డిసి ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరామిక్ ,బిల్డింగ్ ఫ్రేమ్ వర్క్, ప్లాస్టీరింగ్,, ఐరన్ బిల్డింగ్ వంటి టెక్నాలజీస్ పై ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలిపారు.21 నుండి 45 సంవత్సరాల ఏళ్లలోపు వయసు కలిగి, ఎనిమిది లేదా ఆపై తరగతులు చదివిన అభ్యర్థులు ఆర్హులని ఆయన తెలియజేశారు. భవన నిర్మాణ రంగంలో మూడుసంవత్సరాల అనుభవం తప్పనిసరని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వసతి, వెళ్లేందుకు ప్రయాణ ఖర్చు, టాక్ష డిడక్షన్ వంటి సౌకర్యాలు ఉంటాయన్నారు. ఆసక్తి గల ఆంధ్రప్రదేశ్ పౌరులు, 9182818207, 9440042901, 9030227668, 9502798793 సంప్రదించాలన్నారు.

నెంబర్ ప్లేట్‌కు మాస్కులు తొడిగిన వారిపై కేసులు నమోదు చేసిన నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు

తెలంగాణ వీణ/ఓయూ:వాహనానికి మాస్క్ తొడిగి నెంబర్ కనిపించకుండా ట్రాఫిక్ ఛాలన్ల నుంచి తప్పించు కుంటున్న వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టారు నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు. అందులో భాగంగా బుధవారం హబ్సిగూడ చౌరస్తా వద్ద ఓ వాహనదారున్ని నంబరు ప్లేట్ల పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పట్టుకొని చట్ట పరమైన చర్యలు తీసుకున్నారు. నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, మాస్కులు లేదా కనిపించకుండా ఏవైనా పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై జయానంద్, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి జాగ్రత్తగా ప్రయాణించాలని వారు సూచించారు.

అర్హులైన విద్యార్థులు గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సేర్వోస్ ఇంటర్ నేషనల్

- హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షుడు దూడపాక నరేష్ కుమార్ కోరారు

తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి: తెలంగాణలోని విద్యార్థులకు మంచి శుభవార్త తెలంగాణలోని గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది ఈ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణలోని ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కొరకు ఉమ్మడి నోటిఫికేషన్ జారీ అయిందని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశాలు పొందడానికి అర్హులు అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సేర్వోస్ ఇంటర్ నేషనల్ హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షుడు దూడపాక నరేష్ కుమార్ కోరారు విద్యార్థులు డిసెంబర్ 18 నుండి 2023 నుంచి జనవరి 20 2024 వరకు దరఖాస్తు చేసుకొనే గడువు ఉందని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నారని ఆయన పేర్కొన్నారు.

విఆర్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

తెలంగాణ వీణ/కంటోన్మెంట్: విఆర్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం బోయిన్ పల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా టిపిసిసి కార్య దర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వి ఆర్ ఆసుపత్రి ఎం.డి.నందకిశోర్ మాట్లాడుతూ..కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యం తో బస్తీ ప్రజలకు,ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడుతాయని,వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా బిపి,షుగర్, డెంటల్,రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ఎం.డి.జనరల్ మెడిసన్, డాక్టర్ శ్రావణి ఎం.డి.ఎస్.డెంటల్ సర్జన్,డాక్టర్ రచన తో పాటు వైద్యసిబ్బంది మంజుల, మధురరాణి, ఖతీజ, అఫ్రీన్, సమీక్ష, అంబిక,కళ్యాణ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆదరణ అవసరం

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ బుధవారం ఏలూరు మాదేపల్లిలోని ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు అందుతున్న వసతులు పైన, వారికి అందుతున్న వైద్య సదుపాయాల పైన ఆరా తీశారు, వృద్ధుల యొక్క కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు, అలాగే వారికి వృద్ధుల చట్టాల పైన మరియు వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను వివరించడం జరిగింది, పథకాలు పొందడంలో గాని మరి ఏ ఇతర అంశాల్లో కానీ న్యాయసహాయము అవసరమైన పక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయవకోరారు ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల సమీక్ష

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: దెందులూరు నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనుల పురోగతి పై సమీక్షా సమావేశం దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మరియు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ బుధవారం జిల్లాపరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మండలాల వారిగా జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధులతో మంజూరు కాబడిన పనుల వారిగా సమీక్షించి సదరు పురోగతుల గురించి ఇంజనీరింగ్ అధికారాలకు అదేశలు జారీ చేశారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ పద్మశ్రీ జిల్లా పరిషత్ నుంచి నియోజకవర్గంలో మంజూరు చేసిన ప్రతి పనిని త్వరితగతిన పూర్తిచేయలవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహనాధికారి సుబ్బారావు ,పంచాయతీ రాజ్ పర్యవేక్షణ ఇంజనీర్ కేదారేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినర్ రమణ మూర్తి, నియోజకవర్గ స్థాయి,మండల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అనేక కష్టాలు..అవమానాలు ఓర్చుకున్నా:మంత్రి పొంగులేటి

తెలంగాణ వీణ/ఖమ్మం: గత ప్రభుత్వ హయాంలో తాను ఎన్నో అవమానాలను, కష్టాలను ఎదుర్కోన్నానని, పలు సందర్భాల్లో తాను ఒంటరిగా ఉన్నప్పుడు కన్నీళ్ళు పెట్టుకున్నానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. గత ఏడాది ఇదే సమయంలో తనతో పాటు తనను నమ్ముకున్న వాళ్ళను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు, అవమానాలకు గురిచేసిందని, ఆ సమయంలో తన అనుచరులందరికీ తనను కలిసిన సమయంలో బాధను దిగమింగి..వారికి ధైర్యం చెప్పానని, తన బాధను కూడా వ్యక్త పరిస్తే వాళ్ళంతా ఎక్కడ ఇబ్బంది పడతారోననే ఉద్దేశ్యంతో ఒంటరిగా కూర్చొని కన్నీళ్లు కార్చానని అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో భక్తరాందాస్ కళాక్షేత్రంలో రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో మంత్రి ప్రసంగిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ఏదీ ఒట్టిగా రాలేదని.. ఎన్నో కష్టాలకు వర్చుకుంటే ఇక్కడిదాగా వచ్చామన్నారు.ప్రతి కష్టం వెనుక సుఖం ఉంటదని, పతి సుఖం వెనుక కష్టం ఉంటదని చెపుతూ తాను పడిన కష్టం ఒట్టిగా పోలేదన్నారు. రైట్ చాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో గతేడాది నిర్వహించిన నిరుద్యోగుల సదస్సు నుంచే బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై తాను గళం వినిపించిన విషయాన్ని పొంగులేటి గుర్తు చేసుకున్నారు.. పజలు గత ప్రభుత్వంతో విసిగి పోయి మార్పును ఆశించి ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత వివక్షకు గురయ్యారని.. నిరుద్యోగులు అందరూ కలసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని అన్నారు. తమ ప్రభుత్వం ఈ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. టిఎస్ పిఎస్సి ప్రక్షాళనకు మొదటి అడుగు పడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి నాయ్యం జరుగుతుందని హామీ ఇచ్చారు.

పొంగులేటి రాజకీయ ప్రస్థానంపై లఘు చిత్రం

రాజకీయాల్లోకి వచ్చింది మొదలు మంత్రి వరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్థానంపై తయారుచేసిన లఘుచిత్రంను ఈ సభలో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీని రూపొందించిన రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ను పొంగులేటితో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకెళ్ళ రాఘవేంద్ర, ప్రొఫెసర్ చింతా గణేష్, ప్రసన్న హరికృష్ణ మద్దినేని బేబి స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ, గృహ నిర్మాణం, సమ

నేడు కాప్రాలో విద్యుత్ సరఫరా నిలిపివేత

తెలంగాణ వీణ/కాప్రా: కాప్రా జనప్రియ ఫిడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం వంపుగూడ లోని జనప్రియటౌన్ షిప్ విద్యుత్ ఫిడర్ 33/11కే వి వార్షిక నిర్వహణ లో భాగంగా గురువారం ఉదయం 10గం నుండి సాయంత్రం 5గం ల వరకు వంపుగూడ పరిసర ప్రాంతాల్లో ని ,కాప్రా, శాంక్ కాలనీ, నేతాజీ నగర్,గ్రీన్ పార్క్ కాలనీ, అశోక్ కాలనీ, సాయి ప్రియా కాలనీ, కృష్ణ నగర్, జనప్రియ టౌన్ షిప్‌లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందాని సైనిక్ పూరి ఏఈ తెలియజేసారు.

ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు!తుంగతుర్తి రవి



తెలంగాణ వీణ/ఉప్పల్: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లోని వార్డు 15 లో నిర్మించిన స్ట్రీట్ వెండర్స్ యొక్క స్టాల్స్ ను కార్పొరేషన్ వారు తీర్మానం చేసుకుని నిర్మించిన తర్వాత రెవెన్యూ అధికారులు వచ్చి కూలకొట్టడంతో అధికారుల మధ్య ఉన్న సమన్వయ లోపం, పాలకవర్గం యొక్క పనితీరు లోపం కనిపిస్తున్నదని ఇలా ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదు అని ప్రజాప్రతినిధులు ఎవరైతే ఉన్నారో వాళు ృ ఉన్నది ప్రజల పాలన చేయకుండా వృధా పనులు చేస్తే రాబోయే రోజులలో ప్రజలే బుద్ది చెప్తారని అన్నారు.ఇలా స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్ ను కులకొట్టడంతో మున్సిపల్ ఆఫీస్ దగ్గరకి వెళ్లి నిరసనను వ్యక్తం చేసి ప్రజాధనమును వృధా చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మీడియా తో మాట్లాడిన క్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్,మజర్, మనిరాం నాయక్(మీసాల నాయక్), సోమయ్య,ప్రణయ్,శరత్ గౌడ్, మహేష్ నాయక్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొనటం జరిగింది.

11వ తేదీ ఏలూరులో సంక్రాంతి సంబరాలు

- సెట్ వెల్ సీఈఓ మెహెర్రాజ్

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ, జిల్లా యంత్రాంగం, వై.ఎం. హెచ్. ఏ .,సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 11 వ తేదీ గురువారం అచ్చ తెలుగు సంప్రదాయరీతిలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు సెట్ వెల్ సిఈఓ మెహెర్రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 వ తేదీ ఉదయం 9 గంటలకు ఏలూరు వై.ఎం. హెచ్. ఏ హాలులో 'సంక్రాంతి సంబరాలు' నిర్వహిస్తున్నామన్నారు. సంక్రాంతి సంబరాలలో ముగ్గులు, గొబ్బెమ్మలు, బోగి మంటలు, హరిదాసు కీర్తనలు, కవి సమ్మేళనం, కూచిపూడి, జానపద నృత్యాలు, సాహిత్య అవధానం, హరికథ, భువన విజయం, సాహిత్య గోష్టి, కవులకు సత్కారం, వంటి పలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ సంక్రాంతి సంబరాలలో పాల్గొనాలని మెహెర్రాజ్ విజ్ఞప్తి చేశారు.

కేసినేని నాని వైసీపిలో చేరిక

- టీడీపీకి 40 సీట్లు కూడా రావు

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు జిల్లా: ప్రముఖ సీనియర్ టీడీపీ నేత విజయవాడ ఎంపి కేసినేని నాని టీడీపీ ని వీడి వైసీపి పార్టి లో కి చేరారు.ఇది టీడీపీ పార్టి కి లోటు గా భావిస్తున్న నేటి పరిస్థితి నెలకొంది అని పార్టి నేతలు భావిస్తున్నారు.అయితే టీడీపీ ని వీడి వైసీపి లో చేరిన నాని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి 40 సీట్లు కుడా రావని వైసీపి మరల అదికారం లో కి వస్తుందని అన్నారు.

కొమ్ముల లక్ష్మి మృతి పట్ల సీపీఐ నివాళులు

తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడు కొమ్ము నర్సింగ రావు తల్లి కొమ్ము లక్ష్మి (78) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆమె అకాల మరణం పట్ల చేర్యాల మండల సీపీఐ నాయకులు మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ రావును పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అచ్చంపేట ఎమ్మెల్యే బీ డాక్టర్ వంశీ కృష్ణ

తెలంగాణ వీణ/నాగర్ కర్నూల్: అచ్చంపేట, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు అన్ని విదాలుగా అండగా ఉంటామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. బుదవారం అచ్చంపేట అంబేద్కర్? ప్రజా భవన్‌లో నియోజక వర్గంలోని వివిద గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వంశీ కృష్ణ అందజేశారు. అంతకుముందు అచ్చంపేట పట్టణంలోని వివిద కాలనీలలో తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారినికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, తహసిల్దార్ పాండు, కమీషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలకర్లు గౌరీశంకర్?, సునీత , శారద, నేతలు పాల్గొన్నారు.

దుండిగల్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ నియామకం

DUNDIGAL POLICE STATION

తెలంగాణ వీణ/దుండిగల్: సైబరాబాద్ కమిషనరేట్ పరిధి దుండిగల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై రామకృష్ణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో మేడ్చల్ సీసీఎస్‌లో పనిచేసిన సి హెచ్ శంకరయ్య నూతనంగా నియమితులయ్యారు.

ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

CITU
నిరవధిక సమ్మె

తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల: అంగన్వాడీ కార్యకర్తల చేస్తున్న నిరాహార దీక్ష 30వ రోజుకు చేరింది వారి సమస్యలపై పోరాడుతుంటే ప్రభుత్వం మొండి వైఖరి చూపిస్తుందని అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. బుధవారం ఉదయం ద్వారకా తిరుమల మండల పరిషత్ కార్యాలయం వద్ద తమ సమస్యల కోసం అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేస్తుంటే ప్రభుత్వం ఉదాశీనత వైఖరి అవలంబిస్తూ ప్రభుత్వ అధికారులు శిబిరము వద్దకు నోటీసులు తీసుకురావడంతో వారు తిరస్కరించి మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేయడంతో అంగన్వాడీ కార్యకర్తల ఇళ్ల తాళాలు వేసి ఉండటంతో గోడలపై నోటీసులను అంటిస్తున్నారని కార్యకర్తల తెలిపారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటర్ నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి

- రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపు

తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు పరకాల నియోజకవర్గం ప్రధాన భూమిక పోషించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.గ్రాడ్యుయేట్స్ ఓటర్ల నమోదు కార్యక్రమం పై పరకాల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య లతో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ముఖ్యనాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటర్ నమోదు చేసుకునేలా కృషి చేయాలని కోరారు ఎంతో పట్టుదలతో గడిచిన శాసనసభ ఎన్నికలలో తనను శాసనసభ్యులుగా గెలిపించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పనిచేశారని అదే పట్టుదలతో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా గెలుపులో పరకాల నియోజకవర్గం ప్రధాన భూమిక పోషించేలా కృషి చేయాలని అందులో భాగంగానే ఓటర్ నమోదును సీరియస్ గా తీసుకొని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేసుకునేలా బూత్ స్థాయి నుండి పనిచేయాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పరకాల చైతన్యవంతమైన గడ్డా అని బూత్ స్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిబద్ధతతో పట్టభద్రుల ఓటర్ నమోదులో క్రియాశీలకంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంతో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తల్లికి కృతజ్ఞతగా ప్రజలు గత ఎన్నికలలో ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అదే నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ బలమైన గొంతుక ఉండాలని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ పరకాల ఆత్మ గౌరవాన్ని నిలబడేలా లక్ష ఓట్లకు పైగా మెజార్టీ తో ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు.పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో బూత్ స్థాయిలో పట్టభద్రులైన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా కష్టపడి పని చేయాలని గతంలో ఓటరుగా ఉన్నప్పటికీ ప్రతిసారి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అందుకు ఫామ్ 18 పూరించి సంబంధిత పత్రాలు జతపరిచి ఓటు నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తీన్మార్ మల్లన్న కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ పట్టణ యూత్ అధ్యక్షుడు మచ్చ సుమన్ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాజీ జడ్పిటిసి పాడి కల్పన ప్రతాప్ రెడ్డి పరకాల జెడ్పీటీసీ మచ్చ స్వర్ణలత జీవన్ సినియర్ నాయకులు పి సుదర్శన్ గౌడ్ మాజీ ఎంపిపి ఓ.రాంమూర్తి ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆత్మకూరు మండల జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు ఆత్మకూర్ మండల ఎంపిపి మార్క సుమలత రజినీకర్ గౌడ్ గీసుకొండ మండల,ఎంపిపి భీమగానీ సౌజన్య,కె రాజేశ్వరరావు బి చంద్రమౌళి బి కుమార్ జి ప్రశాంత్ కె రాణా ప్రతాప్ జె గోపి రంజాన్ ఆలీ సుధాకర్ రెడ్డి చైర్మన్ ఏరుకొండ రవిందర్ దాసరి బిక్షపతి గీసుకొండ సంగెం మండలాల అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడి పందాలు, జూద క్రీడలకు దూరంగా ఉండి సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోండి

- ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: ఏలూరు డివిజన్ లో కోడి పందెములు, జూదం, గుండాట మొదలగునవి ఆడుటపై నిషేద ఆజ్ఞలు వున్నాయని రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి తెలిపారు. కావున సదరు విషయములో ఉత్తర్వులు ఉల్లంగించిన వారిపై తీవ్రమైన క్రిమినల్ చర్యలు తీసుకోడతాయని ఆయన హెచ్చరించారు. ఇదే విషయం గత డిశంబరు నెలలో కూడా పత్రికా ముఖంగా తెలియజేయడమైనదన్నారు. అదే విదంగా జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ద్వారా జారీచేసిన షరతులు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ప్రజలందరు అప్రమత్తమైఉండి వారి దృష్టికి సాంఘిక వ్యతిరేక కార్యాకలపములకు పాల్పడు వ్యక్తులు గురించి మరియు ప్రదేశముల గురించి సమాచారము తెలిసిన వెంటనే వారు సంబందిత తహసిల్దార్ వారికి లేదా స్టేషన్ హౌస్ ఆఫీసర్ లేదా గ్రామ రెవిన్యూ ఆఫీసర్ లేదా పంచాయతి కార్యదర్శి తెలియజేయవలసినదిగా ఆయన కోరారు. అట్లు తెలియజేసినవారి వివరములు రహస్యముగా ఉంచబడుతాయన్నారు. ఏలూరు రెవిన్యూడివిజన్ పరిధిలో గల ప్రజలందరూ గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ వారి ఆదేశముల ప్రకారము మరియు జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, ఏలూరు వారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, ఏలూరు వారు ఇచ్చిన ఆదేశములను సూచనలను పాటించి కోడి పందెములు, జూదం, గుండాట మొదలగునవి ఆడుటపై నిషేద ఆజ్ఞలు ఉన్నందున సదరు ఆదేశములు ఉల్లంగించిన వారి పైన , ఉల్లంగించినవారికి సహకరించిన వారి పైన చర్యలు తీసుకోబడతాయన్నారు. రైతులు, యువత, ప్రజలు కష్టపడి సంపాదించిన సంపాదనను వృధా చేయకుండా సంక్రాంతి పండుగను బంధువులు కుటుంబ సభ్యులతో జరుపుకొని ఆనందించవలసినదిగా కోరారు. యువత క్రిమినల్ కేసులలో ఉన్న యెడల వారి భవిష్యత్తు ఇబ్బందికరముగా మారును కావున వారి తల్లి తండ్రులను వేదనకు గురి చెయ్యవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిష్పక్షపాతంగా, తటస్థంగా ఎన్నికల నిర్వహణ...

- నూరు శాతం స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పన దిశగా చర్యలు..

- పోలింగ్ శాతం పెంచే దిశగా చర్యలు

- రాజకీయ పక్షాల సమావేశంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్..

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికలను నిష్పక్షపాతంగా, తటస్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ చెప్పారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. మంగళవారం విజయవాడలో కేంద్ర ఎన్నికల కమీషన్ నిర్వహించిన సమావేశంలో చర్చించిన అంశాలను రాజకీయ పక్షాల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డి. రత్నబాబు(బిఎస్పీ), పి. ఆదిశేషు(సిపిఎం), ఎస్. బాబూ ప్రసాద్(కాంగ్రేస్), యం. ధశరధ కుమార్(ఆమ్ ఆద్మీ), పాలి ప్రసాద్(టిడిపి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో నూరుశాతం స్వచ్ఛమైన, దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్నిచర్యలు తీసుకున్నామని ఇందుకు రాజకీయ పక్షాల సహకారం కూడా ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా ఓటర్లను అవగాహన కలిగించే సీప్ అవగాహన కార్యక్రమాలను కూడా ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా సరిహద్దులు, ఇతర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘాచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 50 వేల లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదీన పరచుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో పర్నీచర్, విద్యుత్, ర్యాంప్ ఏర్పాటు, తదితర మౌలిక సదుపాయాలను రానున్న రెండు వారాల్లో పూర్తిచేయడం జరిగుతుందన్నారు. పోలింగ్ సమయంలో క్యూలైన్లో ఎక్కువసేపు నిలబడలేని వారి సదుపాయం కోసం కుర్చీలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒకేచోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట పస్టుఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్ శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన యువతను ఓటరుగా నమోదుచేసే ప్రక్రియలో బాగంగా జిల్లాలో 2023 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత 11 వేల ఓటర్లుగా ఉండగా దానిని ప్రస్తుతం 36 వేలకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. జిల్లాలో అక్టోబరు 28 నుంచి ఇప్పటి వరకు వరకు ఫారం-6,7,8 ద్వారా 3,14,832 ధరఖాస్తులు రాగా ఇంతవరకు 2,84,143 పరిష్కరించడం జరిగిందని, 14,894 తిరస్కరించడం జరిగిందన్నారు. ఇంకా 16,030 ధరఖాస్తులను పరిష్కరించవలసివుందన్నారు. వీటిలో ఫారం-6 కింద 4,861, ఫారం-7 కింద 6,460, ఫారం-8 కింద 4,709 పరిష్కరించవలసియున్నాయన్నారు.

నేడే ఏలూరులో “సామాజిక సమతా సంకల్పం” కార్యక్రమం

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: విజయవాడలో 125 అడుగుల భారతరత్న డా.బి.అర్.అంబేద్కర్ “సామాజిక న్యాయ మహాశిల్పం” ఆవిష్కరణ సందర్భంగా “సామాజిక సమతా సంకల్పం” ఏలూరు జిల్లా సమావేశం ఈనెల 11వ తేదీ గురువారం ఉదయం 10 గం.లకు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ప్రాంగణములో గల గోదావరి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా డా. బి. ఆర్. అంభేద్కర్ జీవిత చరిత్ర తెలియజేసే ఛాయాచిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విదంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఫ్లెక్సీ బ్యానర్ పై డా. బి.ఆర్. అంభేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనన్నారు.

ఆర్కిటెక్ట్, ఇంజినీర్, సర్వేయర్-1 సర్వేయర్-2లకు ఎల్‌టిపి కొత్త లైసెన్సులు జారీ, పాత లైసెన్సులను రెన్యూవల్ గడువు పొడిగింపు...

- జనవరి 17 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు: డిపిఓ టి. శ్రీనివాస విశ్వనాథ్

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: ఆర్కిటెక్ట్, ఇంజనీర్, సర్వేయర్-1 సర్వేయర్-2 లకు ఎల్.టి.పి కొత్త లైసెన్సులు జారీ, పాత లైసెన్సులను రెన్యూవల్ గడువును ఈనెల 17 వరకు పొడిగించునట్లు జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వవాధ్ తెలిపారు. ఏలూరు జిల్లాలో గల 27 మండలములలోని గ్రామపంచాయతీల పరిధిలోని లేఅవుట్లు మరియు భవన నిర్మాణ ప్లానులు తయారు చేయుట మరియు పనుల పర్యవేక్షణ చేయు నిమిత్తము 2024 వ సంవత్సరమునకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు నెం.67, పం.రాజ్ మరియు గ్రా.అభివృద్ధి శాఖ, తేది: 26.02.2002 ప్రకారం ఆర్కిటెక్ట్, ఇంజినీర్, సర్వేయర్-1 మరియు సర్వేయర్-2 లకు లైసెన్సుడు టెక్నికల్ పర్సనల్ (ఎల్.టి.పి) కొత్త లైసెన్సులు జారీచేయుట, పాత లైసెన్సులను రెన్యూవల్ చేయు నిమిత్తం %ాూ% అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు, 2024 సంవత్సరానికి సంబంధించిన %ాూ% లైసెన్స్ అప్లికేషన్స్ స్వీకరించు తేదిని డిశంబరు 30 నుంచి జనవరి 17వ తేదీకి పొడిగించడమైనదని కావున అభ్యర్థులు ఎల్ టి పిఎస్ లు గమనించాలన్నారు. ఈ ప్రకటన కేవలం లైసెన్స్ నిమిత్తం జారీచేయబడినది, ఇది ఉద్యోగ ప్రకటన కాదని అభ్యర్థులు గమనించాలన్నారు. మరిన్ని వివరములకు 9182327008 మరియు 9848582395 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించవచ్చన్నారు.

నగర పాలక సంస్థ సమస్యలు... సత్వర పరిష్కారం చేయాలి

తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు: ఏలూరు నగరపాలక సంస్థలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమస్యలలో నిబంధనల మేరకు పరిష్కరించదగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఏలూరు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏలూరు నగరపాలక సంస్థ కార్మికుల సమస్యలను ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్, ఏ ఐ టి యు సి నాయకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమస్యల ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన అంశాలు మినహా, నగరపాలక సంస్థ పరిధిలో పరిష్కరించదగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకోవలసిన అంశాలను సంబంధిత రాష్ట్ర పుర పరిపాలన శాఖకు పంపాలని కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ వెంకటకృష్ణ ను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏలూరు నగరపాలక కమీషనర్ ఎస్. వెంకట కృష్ణ, హెల్త్ ఆఫీసర్ డా. మాలతీ, ఏ ఐ టి యు సి ఏలూరు కార్యదర్శి ఏ . అప్పలరాజు, ట్రెజరర్ బి. నారాయణరాజు, జాయింట్ సెక్రటరీ ఎస్. శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

భారత్ ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట భద్రతా

తెలంగాణ వీణ/ఉప్పల్: ప్రేక్షకుల సహకారం ఎంతో అవసరం, కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్,జనవరి 25వ తేదీ నుండి 29 వ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐదు రోజుల పాటు జరగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు ఏసిపిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, %ఎ% డీసీపీ కరుణాకర్, ట్రాఫిక్ డీసీపీ 1 మనోహర్, అడ్మిన్ డీసీపీ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన డిఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ్ స్వామి

తెలంగాణ వీణ/ఉప్పల్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మేడ్చల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్. రఘు నాథ్ స్వామి. బస్తీ దవఖాన యందు నియోజకవర్గంలోని ప్రతి ధవఖానాల యందు డాక్టర్లు సమయపాలన పాటించే విధంగా రోగులను జాగ్రత్తగా చూస్తూ మందులను సమయానికి అందించే విధంగా ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అన్నారు, రోగులకు అసౌకర్యంగా ఉన్నట్లయితే తప్పకుండా నేను చర్య తీసుకుంటానని బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు, హాస్పిటల్ యందు సదుపాయాలు బెడ్లు మందులు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

వ్యయ నివేదికలు సమర్పించడంలో అధికారులదే ప్రధాన భూమిక

- అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: ప్రభుత్వ సిబ్బంది ఆదాయ వ్యయ నివేదికలు సకాలంలో సమర్పించుటలో జిల్లా అధికారులదే ప్రధాన భూమికని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఆదాయపు పన్నుశాఖ ఆధ్వర్యంలో ఆదాయ వ్యయ వివరాల నివేదికలు రూపకల్పన, డిటిఎస్, టిసిఎస్ మినహాయింపు తదితర ఆదాయపు పన్ను చట్టాలపై అన్ని శాఖల జిల్లా అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను మినహాయింపు తదుపరి తప్పనిసరిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి టిడిఎస్ చేపించాలని చెప్పారు. టిడిఎస్ చేయకపోవడం వల్ల ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో పెండింగ్ ఉంటుందని, అందుకు భాద్యులను ఆయా శాఖల జిల్లా అధికారులను చేసి నోటీసులు జారీ చేయనున్నట్లు చెప్పారు. గత సంవత్సరం చెల్లించిన పన్ను ప్రకారం రానున్న సంవత్సరం ప్రతి నెలా మినహాయింపు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కాంట్రాక్టర్లుకు చెల్లింపు చేసిన నిధులకు సంబంధించి ఆధార్, పాన్ కార్డు అనుసంధానం అయి ఉండాలని, అనుసంధానం కాకపోతే 20 శాతం టిడిఎస్ చెల్లించాలని చెప్పారు. అనుసంధానం అయితే 2 శాతం చెల్లిస్తే సరిపోతుందని, ఆయా శాఖల అధికారులు బిల్లులు చెల్లింపుల్లో ఆధార్, పాన్కార్డు అనుసంధానాన్ని పరిశీలన చేయాలని చెప్పారు. టిడిఎస్ ఈ ఫైలింగ్ ద్వారా అత్యంత జాగ్రత్తగా చేయాలని చెప్పారు. ఆదాయపుపన్ను చెల్లింపులు, టిడిఎస్ ఏ విధంగా చేయాలనే అంశాలపై ప్రతి బుధవారం హైదరాబాదు ప్రధాన కార్యాలయంలో సాయంత్రం 3–5 గంటల మధ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. మన దేశ తలసరి ఆదాయంలో పన్ను చెల్లింపు దారుల ప్రధానమని చెప్పారు. ప్రతి నెలా తీసుకుంటున్న వేతనాన్ని బట్టి సిబ్బంది యొక్క ఆదాయ వ్యయ వివరాలు, టిడిఎస్ చేయాల్సిన భాధ్యత డ్రాయింగ్ అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. టిడిఎస్ నిర్దేశిత సమయంలో దాఖలు చేయాలని, దాని వల్ల అపరాధ రుసుము బారిన పడకుండా ఉంటామని చెప్పారు. జాప్యం జరిగితే డ్రాయింగ్ అధికారులను భాద్యులను చేస్తామని డ్రాయింగ్ అధికారులు పదవీ విరమణ చేసినా అందుకు బాద్యులు వారే అవుతారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియపై ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ పన్నులు మినహాయింపు, టిడిఎస్, ఈ ఫైలింగ్ ప్రక్రియను పవర్ పాయింగ్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ రవీంద్రనాథ్, ఆదాయపు పన్ను శాఖ టిడిఎస్ పర్యవేక్షణ అధికారులు సునీల్ కుమార్ మిశ్రా, వై.మాధవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులు

- ఉప్పల్ నియోజకవర్గ ఇంఛార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి

తెలంగాణ వీణ/ఉప్పల్: ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులను కేటాయించ నున్నట్టుగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులకు ఈ నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గాల ఇంఛార్జీలు సమస్యలను గుర్తించే పనుల్లో నిమగ్నం కావాలని సూచించారు. నగరంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జీలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గానికి రూ. 10 కోట్ల నిధులను కేటాయించి కావాల్సిన అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతోపాటు మిగతా నియోజక వర్గాలలోనూ నియోజకవర్గం యూనిట్‌గా రూ.10 కోట్ల చొప్పున అభివృద్ధి పనులకు నిధులను కేటాయించ నున్నట్టుగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నిధులను సరైన పద్ధతిలో ఖర్చు చేసే విషయంలో పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీలదే కీలక పాత్రగా సూచించారు. అందుకు ఇంఛార్జీలు అభివృద్ధి పనులను చేపట్టే ప్రాంతాలనుగుర్తించాలన్నారుపార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకు అండగా నిలుస్తామన్నారు. ఏ ఒకరు కూడా అధైర్య పడొద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని, కావాల్సిన నిధులు, పనులను చేసుకొనే అవకాశం ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి

తెలంగాణ వీణ/ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 8 లో రైమండ్స్ కే ఎన్ ఫ్యాషన్ నూతన వస్త్రాలయా నిర్వాహకులు అశ్విన్ రెడ్డి, సురేష్ గౌడ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం షోరూంను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ చెందిన బి ఆర్ఎస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓటమికి నిరాశపడేది లేదు

- ప్రజా తీర్పును గౌరవిస్తాం

- గెలిచిన ఓడిన ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుంటాం

- బలహీనతలు సరిచేసుకుని ప్రజలతో మరింత మమేకమవుతాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: ఎన్నికల్లో ఓటమికి నిరాశ చెందమని ఎన్నికలు అనేవి కమ్యూనిస్టు పార్టీలు వర్గ పోరాటంలో భాగంగా చూస్తాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. బుధవారం స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమికి నిరాశ చెందమని గెలిచినా ఓడిన ప్రజల పక్షాన పోరాటం చేయాల్సింది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. ఎన్నికల్లో తక్కువ ఓట్లు రావడానికి గల కారణాలను విశ్లేషించుకుని బలహీనతలను అధిగమించి భవిష్యత్తులో ప్రజా పోరాటాల ద్వారా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీలు తమ బలాన్ని ఎన్నికల్లో గెలుపోవటముల ఆధారంగా అంచనా వేయవని ప్రజా సమస్యలపై జరిగే పోరాటాలు ఆ పోరాటాల్లో ప్రజల భాగస్వామ్యం ఆధారంగా అంచనా వేస్తాయని ఆయన తెలియజేశారు. ఎన్నికల ఫలితాల్లో ఓడిపోయినా ప్రజా సమస్యలపై పోరాటాల్లో వెనకబడలేదని అన్నారు. కమ్యూనిస్టులు బూర్జువా పార్టీల మాదిరిగా నిరంతరం ఎన్నికల గురించి ఆలోచించవని ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఎన్నికల గురించి ఆలోచిస్తాయని అన్నారు. కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యం అంతరాలు లేని సమ సమాజ నిర్మాణానికి కృషిచేయడమని ఆ కృషిలో భాగంగానే ఎన్నికలు ఏ మేరకు ఉపయోగపడితే ఆ మేరకు ఉపయోగించుకుంటామని తెలియజేశారు. పోరాటాలే ఆయుధంగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీకి ఎన్నికల్లో గెలుపోటములు కుంగ తీయవని మరింత పట్టుదలతో ముందుకు సాగుతామని తెలియజేశారు. బలహీనతలు అధిగమించి భవిష్యత్తు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, ఎం.జ్యోతి, ఎంబి నర్సారెడ్డి, బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కున్సోత్ ధర్మ, కొండపల్లి శ్రీధర్, యస్ ఏ నబి, పిట్టల అర్జున్, రేపాకుల శ్రీను, నిమ్మల వెంకన్న, భూక్య రమేష్, ఎలమంచిలి వంశీ చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

పార్టీ (మార్క్సిస్టు)
CPM
కొత్తగూడెం జిల్లా కమిటీ

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించిన శుభోదయం నగర్ కాలనీవాసులు

తెలంగాణ వీణ/ఉప్పల్: తెలంగాణ అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున ఘన విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డికి శుభోదయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బి.శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

రోనాల్డ్ రాస్ ఐఏఎస్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

తెలంగాణ వీణ/ఉప్పల్: జిహెచ్ఎంసి కమిషనర్ రోనార్డ్ రాస్ ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.అనంతరం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ లో వున్న పలు రకాల పనులను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది.

అభివృద్ధిలో దూసుకుపోతున్న చర్లపల్లి డివిజన్

తెలంగాణ వీణ/ఉప్పల్: సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ సెయింట్ జోసెఫ్ కాలనీలో 1250 మీటర్ల సిసి రోడ్లను స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. పెండింగ్ లో ఉన్న అరకొర పనులను కూడా వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మహేష్ గౌడ్ ,జిహెచ్ఎంసి అధికారులు,సిబ్బంది,డివిజన్ నాయకులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

తెలంగాణ వీణ/ఉప్పల్: చర్లపల్లి డివిజన్‌లో అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఊమెన్ ఆధ్వర్యంలో చక్రిపురం లో ముత్యాల ముగ్గులు పేరిట ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ముఖ్య అతిథుగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం నిజంగా అభినందనీయం అని ముగ్గుల పోటీలు మన సంస్కృతినీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉంటాయని అన్నారు. అనుముల నర్సింహా రెడ్డి, మహేష్ గౌడ్,గంప కృష్ణ, అభయ ప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ హిందీ భాష దినోత్సవం

International Hindi Language Day
MODERN IQRA SCHOOL
SCB NAGAR, RAMAVARAM

International Hindi Language Day
MODERN IQRA SCHOOL
SCB NAGAR, RAMAVARAM

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:ప్రపంచంలో మాట్లాడే రెండవ అతి పెద్ద భాష హిందీ అని అలాంటి హిందీ భాష భారతీయులందరూ నేర్చుకోవాలి అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ భాష దినోత్సవం సందర్భంగా స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భాష వివిధ దేశాల ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంచుతుందన్నారు. అలాంటి ప్రపంచ భాషలలో హిందీ భాష కూడా ఒకటని పేర్కొన్నారు. హిందీ భాషను నేర్చుకోవడం చాలా మంచిదని అన్నారు. పిల్లలు హిందీ భాష గొప్పతనాన్ని గురించి తెలుపుతూ ప్రసంగాలు కవితలు వినిపించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, హిందీ ఉపాధ్యాయురాళ్ళు నసీమా, జేఫీషా విద్యార్థులు పాల్గొన్నారు.

యువకులు సామాజిక స్పృహతో పని చేయాలి

- భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఎస్పీని డివైఎఫ్ఐ ప్రతినిధి బృందం బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాసతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యా వైద్యం కోసం మంచి ప్రవర్తన కోసం సమాజ మార్పు కోసం యువకులు ఎలాంటి పాత్ర పోషించాలో అందుకు తగ్గ యువకుల్ని తయారు చేసే దానికోసం డివైఎఫ్ఐ ముఖ్యపాత్ర పోషించాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం సమాజ మార్పు కోసం పాటుపడిన మహనీయుల్ని స్మరించుకుంటూ ముద్రించిన క్యాలెండర్ చాలా బాగుందని అభినందించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరభద్రం నవీన్ నాగకృష్ణ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ వీణ/అచ్చంపేట: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అచ్చంపేట తాలూకా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మీనుగ ఖాజ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అచ్చంపేట పట్టనంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఆసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కజ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పని చేస్తూ కుటుంబాలు గడవక గోస తీస్తున్న కార్మికులను గత ప్రభుత్వాలు విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్? ప్రభుత్వం లో నైనా కార్మికుల హక్కులను కాపాడి ఆదుకోవాలని కోరారు. ఈసందర్భంగా నూతన కమిటీని అచ్చంపేట కౌన్సిలర్?లు గౌరీశంకర్? తదితరులు సన్మానిచారు. ఈకార్యక్రమంలో సంఘం నేతలు హరిశ్చంద్ర, బుచ్చయ్య, సీమోన్?,శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ తాపికార్మిక సంఘం
Galaxy S20 FE 5G

గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఘనంగా నిర్వహించాలి

- వివిధ శాఖాధిపతులతో జిఎం వెల్ఫేర్ బసవయ్య

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఈనెల 26వ తేదీన నిర్వహించ తలపెట్టిన 75వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి బసవయ్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జిఎం(పర్సనల్)కే.బసవయ్య కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ సివిల్ ఈఅండ్ఎం ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్)కే.బసవయ్య మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేసే కవాతు వందనం మార్చ్ ఫాస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. వేడుకలలో పాల్గొనే ఉత్తమ ఉద్యోగులు సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేసి ఈ 75వ గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) కె.శ్రీనివాసరావు, డిజిఎం (సివిల్) రాజ శేఖర్, ఎస్ఓటు జిఎం(సెక్యూరిటీ) జే.వేణు మాధవ్, డివై.సిఎంఓ కే.నాగరాజు, ఎస్ఈ(ఈ అండ్ ఎం) రామ శేషయ్య, పర్సనల్ మేనేజర్ లు ముకుంద సత్యనారాయణ, ఫైనాన్స్ మేనేజర్ రాజేశ్వరరావు, డివైపిఎంలు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, డివై.ఎస్ఈ(సివిల్)రవి కుమార్, ఆసిస్టంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్ ఇతర పర్సనల్ సిబ్బంది పాల్గొన్నారు.

2024వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా ప్రతినిధి: సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో,పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అధ్యక్షతన, నర్సారెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ 2024 వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తుంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభయ హస్తం 5 పథకాల కొరకు ప్రజలు చేసుకున్న దరఖాస్తులు దిగ్విజయంగా ఆన్లైన్ చేయడం జరిగుతుందని , గత ప్రభుత్వంలో ఏ పథకాలు అమలు కాలేదని ,, గత ప్రభుత్వం చేసిన ప్రతి పథకం అవినీతికి పాల్పడినవెనని అన్నరు... ఇట్టి కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, పట్టణ అద్యక్షుడు మొనాగారి రాజు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హనుమాండ్ల నాగరాజు నేత, పిసిసి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇక్బాల్,కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రావు,యువజన కాంగ్రెస్ మాజీ తలకొక్కుల ప్రేమ్ కుమార్ నేత, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం, మైనారిటీ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ ఫారూఖ్ జాని, సీనియర్ నాయకులు మహంకాళి చంద్రం, పట్టణ ఉపాధ్యక్షులు బాగమ్మోల్ల మల్లేష్,అడ్వకేట్ ఎన్నెల్లి స్వామి, మరియు తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా సిఎంఆర్ హైస్కూల్ వార్షికోత్సవం...

CMR HIGH SCH

తెలంగాణ వీణ/కంటోన్మెంట్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా తల్లి దండ్రులు తమ పిలలను ప్రోత్సహించాలని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ వైభవంగా విద్యార్థుల కేరింతల తో జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సి ఎం.ఆర్ విద్యాలయాల అధిపతి గోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ని వెలిగించి వార్షికోత్సవాన్ని పారంభించారు . ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. విద్యార్థినులు తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థుల కు మర్రి రాజశేఖర్ రెడ్డి , గోపాల్ రెడ్డి లు బహుమతులను అందజేసి వారిని అభినందిచారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. కార్యక్రమం జరుగుతున్న వరకు పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కేరింతలతో మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ ,పాఠశాల డైరెక్టర్ ఎస్.కె. రెడ్డి , ప్రిన్సిపల్ నాగేశ్వరి ల తోపాటు విద్యార్థుల తల్లి దండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

- ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న పుల్లని వేణు

తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల సోమవారం రోజున చేర్యాల పట్టణ కేంద్రంలో ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్ సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి పుల్లని వేణు డిమాండ్ చేశారు అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ప్రవేశ పెట్టిన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయకరణ, కార్పోరేటీకరణ,ప్రయి వేటీకరణ చేసేందుకు కుట్ర చేస్తుందని విద్యను సామాన్యులకు దూరం చేయాలని చూస్తున్న బిజెపికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ విద్యా విధానం ద్వార పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యా దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.తెలంగాణ విభజన హామీల మేరకు రాష్ట్రానికి వచ్చే విద్యాసంస్థలను ఇవ్వకుండా కక్ష్యపూరింతగా వ్యవహరిస్తోందని దానిని తిప్పికొట్టాలన్నారు. ఇందుకోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పార్లమెంట్ మార్క్ యువజన, విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, మేధావులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెల్డి సాయికిరణ్ రెడ్డి,ఎర్రోళ్ల అఖిల్, రాజేందర్, రాకేష్, అభిమన్యూ, కళ్యాణ్, లోకేష్ పాల్గొన్నారు.

దళిత ద్రోహులకు అండగా జనగామ ఎమ్మెల్యే

తెలంగాణ వీణ న్యూస్/సిద్దిపేట జిల్లా ప్రతినిధి: సిద్దిపేట్ జిల్లా దూల్మిట్ట గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, దళిత బంధు పథకం పేరుతో, ఉమ్మడి మద్దూరు మండలంలోని పలు గ్రామాల్లో దళితుల వద్ద రూపాయలు వసూలు చేసిన వారికి, జనగామ ఎమ్మెల్యే అండగా నిలుస్తున్నారనీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు, దళిత జనోర్ధారణ, సామాజిక లక్ష్యంతో ఆర్థిక అభ్యుద్ధినీ దళిత వర్గాల్లో తీసుకురావాలని, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చెప్పారని, కానీ దానికి విరుద్ధంగా మాజీ ఎమ్మెల్యే బలంతో, అధికార పార్టీ పేరుతో వసూలు చేసిన సంగతి, నేటి ఎమ్మెల్యేకు తెలిసి కూడా నేడు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ను కల్పించడంలో, ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు, ఎమ్మెల్యే గారు దళితుల పక్షాన నిలబడతారని ఆశించాం. కానీ ద్రోహుల పక్షనా నిలబడతారనేది తెలుసుకోలేకపోతున్నాము. దళితుల చెమటతో రక్త మాంసాలను పిండి చేసి సంపాదించిన సొమ్మును, అలాగే కొంత మంది భార్యల పుస్తెలతాడు, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర తాకట్టు పెట్టి డబ్బులు ఇచ్చారని, తెలిసి కూడా వారి పక్షాన నిలబడి డబ్బులు ఇవ్వాల్సింది పోయి, దళితులకు అన్యాయం చేసిన వారిపై అండగా నిలబడటం ఎందుకో తెలియడం లేదు. కావున ఇక్కడి దళితులతో పాటు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పని విధానాన్ని పరిశీలిస్తున్నారని, ఎవరి పక్షాన నిలబడుతున్నారో, ప్రజలు గమనిస్తున్నారని, తెలిపారు. ఈ కార్యక్రమములో పర్ది కనకరాములు, తూషలపురం రాజు, చెన్నోజు రాజు, బ్రహ్మము, రమేష్, సిద్దులు రాజు, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

డీఎం ప్రసూనలక్ష్మీ చేతుల మీదుగా కండక్టర్ జ్యోతికి అవార్డు అందజేత

తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి: నర్సంపేట విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ జ్యోతికి స్థానిక డిపో మేనేజర్ కె ప్రసూనలక్ష్మీ చేతుల మీదుగా బుధవారం అవార్డు ప్రధానం చేశారు.పలువురు డ్రైవర్లు కండక్టర్లు మెకానిక్ లకు ఆమె అవార్డులు ప్రదానం చేసి ప్రతి ఒకరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ జె భవానీ సూపరింటెండెంట్ వెంకటదాస్ రెడ్డి ఎన్ వి రెఢి శ్రీనివాస్ రావు రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు 15వ తేదిన నిత్య కళ్యాణం అద్భుత సేవలో రద్దు

తెలంగాణ వీణ/ద్వారక తిరుమల: చిన్న వెంకన్న ఆలయంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ఈనెల ది 14వ తేది నుండి 16వ తేది వరకు సంక్రాంతి సంబరాలు ఆలయ తూర్పు జంట గోపురాల వద్ద గల ఖాళీ స్థలం నందు కోలాటాలు, భజనలు, నృత్యాలు, హరిదాసులు, బుడబుక్కలు, వేషధారణలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు.ది 15వ తేదీ సంక్రాంతి సందర్భంగా నిత్యార్జిత కల్యాణాలు అర్జిత సేవలు జరుపబడవని ఆలయ వర్గాలు తెలిపాయి.16వ తేదీ మధ్యాహ్నం స్వామివారు ఆలయం నుండి గజలక్ష్మి, అశ్వము, వృషభములు,కోలాటా నృత్యాలు, మరియు వివిధరకాల మేళ తాళాలు చిత్రవిచిత్ర వేషాలతో అంగరంగ వైభవముగా దొరసానిపాడు గ్రామమునకు బయలుదేరి గ్రామంలోని పుర వీధులలో పైనుంచి కనుము మండపము వద్దకు తోడ్కొని వచ్చి మండపం వద్ద ఉత్సవము నిర్వహించబడునని కావున భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సిరీస్ ప్రారంభానికి ముందే అఫ్గాన్‌కు భారీ షాక్.. స్టార్ స్పిన్నర్ ఔట్..

భారత పర్యటనకు వచ్చిన అఫ్గానిస్తాన్ గురువారం నుంచి మెన్ ఇన్ బ్లూతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ మేరకు ఇరు జట్లూ ఇదివరకే మొహాలీ చేరుకుని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టిన నేపథ్యంలో అఫ్గాన్ జట్టుకు భారీ షాక్ తాకింది. టీ20లలో ఆ జట్టు మేటి బౌలర్ రషీద్ ఖాన్.. సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్నునొప్పికి ఆపరేషన్ చేయించుకున్న రషీద్ ఇంకా పూర్తిస్థాయిలో కోలుకోలేదని, అతడు ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడని స్టాండ్ ఇన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ తెలిపాడు. అయితే సిరీస్ మొత్తానికి దూరమైనా రషీద్ మాత్రం జట్టుతోనే ఉండనున్నాడు.వన్డే వరల్డ్ కప్ తర్వాత లోయర్ బ్యాక్ పెయిన్‌తో ఇబ్బందిపడ్డ రషీద్.. ఇటీవలే సర్జరీ చేయించుకున్నాడు. రషీద్ గైర్హాజరీలో అఫ్గాన్.. యూఏఈతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడి 2-1 తేడాతో గెలుచుకుంది. ఇక భారత్‌తో టూర్‌కు జట్టును ప్రకటించే సమయంలో రషీద్ పేరును చేర్చినా అతడు ఆడటం కష్టమేనని అఫ్గాన్ క్రికెట్ బోర్డు కూడా సంకేతాలిచ్చింది. 18 మంది సభ్యుల జాబితాలో రషీద్ పేరును ఆఖరున చేర్చింది. తాజాగా జద్రాన్.. రషీద్ సిరీస్ నుంచి దూరమయ్యాడని చెప్పాడు. భారత పిచ్‌లపై అపార అనుభవం ఉన్న రషీద్ లేకపోవడంతో అఫ్గాన్ స్పిన్ దళాన్ని ముజీబ్ ఉర్ రెహ్మాన్, నూర్ అహ్మద్‌లు నడిపించనున్నారు. అంతేగాక ఆ జట్టులో సీనియర్ స్పిన్నర్ మహ్మద్ నబీ కూడా ఉన్నాడు.

నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానెకు భారీ షాక్.. 8 ఏండ్ల జైలుశిక్ష

నేపాల్‌లో భారత సంతతి క్రికెటర్ సందీప్ లమిచానెకు భారీ షాక్ తగిలింది. మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డ కేసులో లమిచానెను దోషిగా తేల్చిన నేపాల్ కోర్టు.. అతడికి ఎనిమిదేండ్ల జైలు శిక్షను ఖరారుచేసింది. 2022 ఆగస్టులో లమిచానె.. ఖాట్మాండులో 17 ఏండ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడ్డట్టు కేసు నమోదుకాగా సుమారు ఏడాదిన్నర విచారణ తర్వాత కోర్టు అతడిని దోషిగా తేల్చింది. జైలు శిక్షతో పాటు బాధితురాలికి నష్టపరిహారం కూడా చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు షిషిర్ రాజ్ దకల్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది.2022 ఆగస్టు 21న ఖాట్మాండులో ఉన్న ఓ హెూటల్‌లో లమిచానె.. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డట్టు బాధితురాలు అతడిపై కేసు నమోదుచేసింది. హెూటల్ లోని సీసీ టీవీ పుటేజీలతో పాటు అతడిని విచారించిన పోలీసులు సెప్టెంబర్‌లో అతడిపై కంప్లయింట్ దాఖలు చేసి అరెస్టు చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిగిన ఈ కేసులో లమిచానె 2022 అక్టోబర్‌లో పోలీసుల ఎదుట లొంగి పోయాడు. డిసెంబర్‌లో బెయిల్‌పై విడుదలైన లమిచానె.. నేపాల్‌తో పాటు పలు క్రికెట్ లీగ్‌లలో కూడా ఆడాడు. తాజాగా అతడిపై నేపాల్ కోర్టు అతడికి శిక్ష ఖరారు చేసింది.

ప్రణయ్‌కు షాక్..
రెండో రౌండ్‌కు సాత్విక్-చిరాగ్ జోడీ

భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కొత్త ఏడాదిని ఓటమితో ప్రారంభించాడు. కౌలాలాంపూర్ వేదికగా జరుగుతున్న మలేషియా ఓపెన్ - 2024లో ప్రణయ్.. తొలి రౌండ్‌లోనే వెనుదిరిగాడు. ప్రపంచ 8వ ర్యాంకర్ అయిన ప్రణయ్.. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో 14-21, 11-21 తేడాతో డెన్మార్క్ ప్లేయర్ అండర్ అంటోన్సెన్ చేతిలో ఓటమి పాలయ్యాడు. రెండు సెట్లలోనూ తేలిపోయిన ప్రణయ్.. ఏ మాత్రం ప్రతిఘటన లేకుండానే ప్రత్యర్థికి మ్యాచ్‌ను అప్పగించాడు.అసలే ఈ ఏడాది పారిస్ ఒలింపిక్స్ ఉన్న నేపథ్యంలో కొత్త ఏడాదిని ప్రణయ్ ఓటమితో ఆరంభించడం అతడిని నిరాశపరిచేదే. అంటోన్సెన్‌తో మ్యాచ్‌లో తొలి సెట్‌లో తేలిపోయిన ప్రణయ్.. రెండో సెట్ ఆరంభంలో కొంత పోరాడాడు. ఒకదశలో 7-7తో సమంగా ఉన్నా తర్వాత మళ్లీ లయ కోల్పోయి గేమ్‌తో పాటు మ్యాచ్ కూడా కోల్పోయాడు.

'అర్జున' అందుకోవడం గర్వంగా ఉంది : షమీ

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దేశంలో రెండో అత్యున్నత పురస్కారమైన అర్జున అవార్డు ను అందుకున్న విషయం తెలిసిందే. మంగళవారం ఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు దక్కడం పట్ల షమీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.'ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రపతి చేతులమీదుగా ప్రతిష్టాత్మక అర్జున అవార్డు అందుకోవడం గర్వంగా అనిపిస్తోంది. నేను ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో సహాయ సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు. కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు చూసిన సమయంలో నాకు చాలా మంది మద్దతుగా నిలిచారు. వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. నా కుటుంబం, అభిమానులు, కోచ్, బీసీసీఐ, జట్టు సభ్యులకు, సిబ్బంది ఎంతో సహకారం అందించారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. నా కష్టాన్ని గుర్తించి అవార్డును ప్రకటించినందుకు ధన్యవాదాలు. నా దేశం గర్వపడేలా నా వంతు కృషి చేస్తాను. అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి నిరంతరం శ్రమిస్తా. అవార్డులు అందుకున్న తోటి క్రీడాకారులకు అభినందనలు' అని షమీ పోస్టులో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

ఫీల్డింగ్ చేస్తుండగా తలకు బలంగా తాకిన బంతి.. వ్యక్తి మృతి

క్రికెట్ ఆట ఎంత వినోదాన్ని పంచినా తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే అది ఎంత క్రూయల్ గేమ్ అనేది మరోసారి నిరూపితమైంది. ఫీల్డింగ్ చేస్తుండగా ఓ వ్యక్తికి బంతి బలంగా తాకి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ముంబైలో వెలుగుచూసింది. బ్యాటర్ కొట్టిన బంతి వేగంగా వచ్చి తలను తాకడంతో జయేశ్ సావ్లా అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ముంబైలోని దాద్కర్ మైదానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. దాద్కర్ మైదానంలో కుచ్చీ వీసా ఓస్వల్ వికాస్ లెజెండ్ కప్ ఆడుతుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. 50 ఏండ్లకు పైబడిన వ్యక్తులే ఈ టోర్నీ ఆడుతున్నారు. టీ20 ఫార్మాట్‌లో ఆడుతున్న ఈ టోర్నమెంట్‌తో పాటు ఇదే మైదానంలో పక్కనే ఉన్న పిచ్‌పై మరో మ్యాచ్ (లోకల్ గ్రౌండ్స్‌లో ఒకే గ్రౌండ్‌లో నాలుగైదు మ్యాచ్‌లు ఆడటం సర్వసాధారణమే) జరుగుతున్నది. ఆ మ్యాచ్‌లో బ్యాటర్ కొట్టిన బంతి వేగంగా వచ్చి జయేశ్ సావ్లాకు చెవి పక్కన బలంగా తాకింది. దీంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న వాళు ఆస్పత్రికి తరలించినా అతడు అప్పటికే మరణించాడని వైద్యులు తేల్చారు. ఇందులో కుట్ర వంటిది ఏదీ లేదని, ప్రమాదవశాత్తూ సంభవించిందేనని పోలీసులు స్పష్టం చేశారు.అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిల్ హ్యూగ్స్ కూడా ఇదే విధంగా మరణించిన విషయం క్రికెట్ అభిమానులకు తెలిసిందే. 2014లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదికగా న్యూసౌత్‌వేల్స్ - సౌత్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తూ హ్యూగ్స్ తలకు గాయమవడంతో అతడు చనిపోయాడు. ఆస్ట్రేలియా క్రికెటర్లైన ఆరోన్ ఫించ్, డేవిడ్ వార్నర్‌లకు హ్యూగ్స్ మంచి మిత్రుడు.

తొలి మ్యాచ్‌కు ముందే టీమిండియాకు షాక్.. రన్ మిషీన్ దూరం.. ఓపెనర్లుగా వాళ్లే..!

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్టుగా అయింది టీమిండియా ఫ్యాన్స్ పరిస్థితి. 14 నెలల తర్వాత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. మొహాలీ (పంజాబ్) వేదికగా గురువారం అఫ్గానిస్తాన్‌తో జరుగబోయే తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఈ విషయాన్ని స్వయంగా భారత జట్టు హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడే వెల్లడించాడు. తొలి మ్యాచ్‌కు ముందు పాత్రికేయులతో నిర్వహించిన ప్రీమ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ద్రావిడ్ ఈ విషయాన్ని చెప్పాడు. వ్యక్తిగత కారణాలతోనే కోహ్లీ ఈ మ్యాచ్‌కు దూరమవుతున్నాడని, అయితే అతడు ఇండోర్‌తో ఈనెల 14న జరుగబోయే మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉంటాడని ద్రావిడ్ తెలిపాడు.

విండీస్‌తో సిరీస్‌కు జట్టును ప్రకటించిన ఆసీస్..
వార్నర్ స్థానాన్ని భర్తీ చేసేది అతడే..!

స్వదేశంలో వెస్టిండీస్‌తో త్వరలో జరుగబోయే రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌లు ఆడనున్న ఆస్ట్రేలియా.. రెండు ఫార్మాట్లకు జట్లను ప్రకటించింది. జనవరి 17 నుంచి మొదలుకాబోయే ఈ సిరీస్‌లో ఆసీస్.. టెస్టులలో రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ సారథ్యంలోనే ఆడనుంది. ఇటీవలే టెస్టులు, వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన ఆసీస్ టెస్టు ఓపెనర్ డేవిడ్ వార్నర్ స్థానంలో ఆ జట్టు.. స్టీవ్ స్మిత్‌ను ప్రకటించింది. విండీస్‌తో సిరీస్‌లో ఓపెనర్ ఖవాజాకు తోడుగా స్మిత్ ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. స్మిత్ టెస్టు ఓపెనర్‌గానే గాక వన్డేలలో సారథిగా ఉండనున్నాడు.వార్నర్ ప్లేస్‌ను ఎవరు భర్తీ చేస్తారు..? అన్న ప్రశ్నకు సెలక్టర్లు సమాధానం చెప్పినా ఇది తాత్కాలికమా..? లేక దీర్ఘకాలం కొనసాగిస్తారా..? అన్నది మాత్రం స్పష్టత లేదు. కామెరూన్ గ్రీన్ ను కూడా టెస్టు జట్టులోకి తీసుకోగా అతడు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. మాథ్యూ రెన్షా కూడా ఆసీస్ జట్టులోకి వచ్చాడు. 13 మంది సభ్యులతో కూడిన ఆస్ట్రేలియా టెస్టు జట్టు కింది విధంగా ఉంది.విండీస్‌తో టెస్టులకు ఆసీస్ జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బొలాండ్, అలెక్స్ కేరీ, కామెరూన్ గ్రీన్, జోష్ హెజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబూషేన్, నాథన్ లియాన్, మిచెల్ మార్ష్, మాథ్యూ రెన్షా, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్

ముంబైలో కాదు.. ఈసారి ఆ రెండు నగరాలలో డబ్ల్యూపీఎల్ రెండో సీజన్!

గత సీజన్‌లో ముంబై వేదికగా ఐదు జట్లతో అభిమానులను అలరించిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)ను ఈ ఏడాది డబుల్ సక్సెస్ చేయడానికి బీసీసీఐ సన్నాహకాలు మొదలుపెట్టింది. గత సీజన్ మొత్తం ముంబై వేదికగానే నిర్వహించిన ఈ టోర్నీని ఈ ఏడాది ఆ నగరంలో కాకుండా బెంగళూరు, ఢిల్లీలో నిర్వహించేందుకు బీసీసీఐ కసరత్తులు మొదలుపెట్టినట్టు సమాచారం. ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో మొదలవవనున్న ఈ లీగ్ దేశ రాజధాని, ఐటీ క్యాపిటల్‌లో జరిగితే అది అభిమానులను మరింత చేరువవడం ఖాయం. దీనిపై బీసీసీఐ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.గత సీజన్‌లో డాక్టర్ డీ వై పాటిల్ స్టేడియంలోనే మ్యాచ్‌లు అధికంగా జరిగాయి. 2023లో అభిమానులను స్టేడియాలకు రప్పించేందుకు గాను బీసీసీఐ.. మహిళలకు ఉచితంగానే చూసే వీలు కల్పించింది. ఈ ఏడాది కూడా డబ్ల్యూపీఎల్‌ను డబుల్ సక్సెస్ చేసేందుకు ఇదే ఫార్ములాను ఫాలో అవనుందని సమాచారం. గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ - ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ముగిసిన ఫైనల్స్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో ముంబై తొలి టైటిల్‌ను దక్కించుకున్న విషయం తెలిసిందే. డబ్ల్యూపీఎల్‌లో ఇటీవలే వేలం ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఐదు జట్లు రెండో సీజన్ కోసం వేచి చూస్తున్నాయి. డబ్ల్యూపీఎల్ ముగిసిన వెంటనే మార్చి 22 నుంచి ఐపీఎల్ - 17 వ సీజన్ మొదలయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఇషాన్ ఒక్కడే కాదు.. అయ్యర్‌పైనా క్రమ'శిక్ష'ణ చర్యలేనా..?

రేపట్నుంచి స్వదేశంలో అఫ్గానిస్తాన్ వేదికగా జరగాల్సి ఉన్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌తో పాటు మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు సెలక్టర్లు అవకాశం కల్పించలేదు. అయితే ఇషాన్ కిషన్.. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్థాంతరంగా ఇంటికి వచ్చి ఆ తర్వాత ఇక్కడ బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ నిర్వహించే 'కౌన్ బనేగా కరోడ్‌పతి' షోలో పాల్గొన్నందుకు గాను అతడిపై బీసీసీఐ క్రమశిక్షణా చర్యల కింద అఫ్గాన్‌తో సిరీస్ నుంచి తప్పించిందని వార్తలు వెలుతుండగా తాజాగా అయ్యర్ కూడా అదే బాటలో ఉన్నాడని తెలుస్తోంది.ఇషాన్ కిషన్.. బీసీసీఐ అనుమతి లేకుండా టీవీ షోలో పాల్గొన్నందుకు ప్రతిఫలం అనుభవిస్తున్నాడని, అందుకే అతడిని సెలక్టర్లు పక్కనబెట్టారని గత కొద్దిరోజులుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇషాన్ కథ ఇలా ఉంటే శ్రేయస్ కూడా టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఆగ్రహం తెప్పించే విధంగా వ్యవహరిస్తున్నాడని అందుకే అతడినీ అఫ్గాన్‌తో సిరీస్‌లో తప్పించినట్టు ప్రముఖ బెంగాలీ డైలీ 'ఆనంద్‌బజార్ పత్రిక' ఓ కథనంలో పేర్కొంది. అయితే సెలక్టర్లకు, బోర్డుకు కోపం తెప్పించేంత పని అయ్యర్ ఏం చేశాడన్నది మాత్రం స్పష్టత లేదు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
సినిమా
గురువారం 11 జనవరి 2024

నయనతారపై కేసు నమోదు!.. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉంది..

లేడీ సూపర్ స్టార్ నయనతార సినిమా చిక్కుల్లో పడింది. ఇటీవల నయనతార ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నపూర్ణి'. చెన్నైలో వరదల సమయంలో ఈ సినిమా థియేటర్ లో విడుదలై యావరేజ్ గా ఆడింది. అయితే, ప్రస్తుతం ఈ మూవీ తమిళంతోపాటు పలు ఇతర భాషల్లోనూ ఓటీటీలో విడుదలైంది. ఈ క్రమంలో శివసేన మాజీ నేత ఒకరు.. ఈ సినిమా హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ హీరోయన్ నయనతారతోపాటు చిత్రయూనిట్ పై కేసు పెట్టినట్లు సమాచారం.హిందూ సమాజం మనోభావాలు దెబ్బతినేలా ఈ సినిమాలో ఏముందంటే.. ఇందులో బ్రాహ్మణ అమ్మాయిగా నటించిన నయనతార మాంసం వండటం, నమాజ్ చేయడం వంటి కొన్ని సీన్స్ ఉన్నాయట. దీంతో బ్రాహ్మణ కమ్యూనిటీని కించపరిచే విధంగా సినిమాలో సన్నివేశాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఓటీటీలో ప్రసారమవుతున్న 'అన్నపూర్ణి' సినిమా ఆపాలని.. రాష్ట్రీయ హిందూ మహాసభ రాష్ట్రీయ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. విడుదలకు ముందు కూడా ఈ సినిమాపై వివాదం నెలకొంది.

విరాట్ కోహ్లీ నాకు బావ అవుతాడు : రుహానీ శర్మ

'చిలసౌ' చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది టాలీవుడ్ నటి రుహానీ శర్మ . ఈ భామ ప్రస్తుతం వెంకటేష్ కథానాయకుడిగా వస్తున్న 'సైంధవ్' చిత్రంలో ఓ కీలక పాత్రను పోషిస్తున్నది. శైలేష్ కొలను దర్శకత్వంలో వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. శ్రద్ధా శ్రీనాథ్ కథానాయిక. సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఇక విడుదల దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ వేగం పెంచింది.అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ షాప్ ఓపెనింగ్‌కు వచ్చిన రుహానీ శర్మ మీడియాతో ఆసక్తికర విషయాలను పంచుకుంది. వెంకటేశ్ అంటే తనకు చాలా అభిమానం అని తన కామెడీ టైమింగ్ బాగుటుందని తెలిపింది. ?ఇక సైంధవ్ మూవీలో నేను డాక్టర్ రేణు పాత్రలో కనిపించబోతున్నాను. చిన్నప్పుడు నేను డాక్టర్ అవ్వాలి అనుకున్నాను కానీ కల నెరవేరలేదు. కానీ సైంధవ్‌తో ఆ కల తీరబోతుంది. అని తెలిపింది. అయితే యాంకర్ అడుగుతూ.. మీకు అనుష్క శర్మ సిస్టర్ అవుతుందని అడుగగా.. రుహానీ స్పందిస్తూ.. అవును అనుష్కా నాకు అక్క అవుతుంది. విరాట్ కోహ్లీ నాకు బావ అవుతాడు. వారిద్దరు చాలా మంచిగా, నాతో నార్మల్‌గా ఉంటారు. అందుకే వాళ్ళు అంటే నాకు చాలా ఇష్టం అంటూ రుహానీ వెల్లడించింది. దీంతో ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా నేపథ్యంలో సాగే స్టోరీతో తెరకెక్కుతున్న జనవరి 13న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తున్నారు. సైంధవ్‌కు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.

థ్యాంక్యూ గుంటూరు.. ఇది గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే జ్ఞాపకం : మహేశ్‌బాబు

టాలీవుడ్ సూపర్ స్టార్ హీరో మహేశ్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తోన్న హ్యాట్రిక్ మూవీ గుంటూరు కారం. ఎస్ఎస్ఎంబీ 28గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను మంగళవారం ఏపీలోని గుంటూరులో నిర్వహించిన విషయం తెలిసిందే. మహేష్ సొంత ఊరైన గుంటూరులో ఈ వేడుక జరగడంతో అభిమానులు భారీ ఎత్తున్న హాజరై ఈవెంట్‌ను గ్రాండ్ సక్సెస్ చేశారు. ఇక ఈ వేడుకకు భారీ రెస్పాన్స్ రావడంతో తాజాగా ఈ ఈవెంట్‌పై మహేష్ సోషల్ మీడియా వేదికగా ఓ స్పెషల్ పోస్ట్ పెట్టాడు.టాలీవుడ్ సూపర్ స్టార్ హీరో మహేశ్‌బాబు , త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తోన్న హ్యాట్రిక్ మూవీ గుంటూరు కారం . ఎస్ఎస్ఎంబీ 28గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను మంగళవారం ఏపీలోని గుంటూరు లో నిర్వహించిన విషయం తెలిసిందే. మహేష్ సొంత ఊరైన గుంటూరులో ఈ వేడుక జరగడంతో అభిమానులు భారీ ఎత్తున్న హాజరై ఈవెంట్‌ను గ్రాండ్ సక్సెస్ చేశారు. ఇక ఈ వేడుకకు భారీ రెస్పాన్స్ రావడంతో తాజాగా ఈ ఈవెంట్‌పై మహేష్ సోషల్ మీడియా వేదికగా ఓ స్పెషల్ పోస్ట్ పెట్టాడు.

మనం ఇలాగే కలిసి ప్రయాణం చేద్దాం.. హృతిక్ రోషన్‌కు ఫైటర్ దర్శకుడు స్పెషల్ బర్త్ డే విషెస్

బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్, స్టైలిష్ యాక్టర్ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు 'హృతిక్ రోషన్'. కహెూ నా.. ప్యార్ హై(2000) సినిమాతో బాలీవుడ్‌లోకి హీరోగా ఎంట్రీ ఇచ్చి.. అనతి కాలంలోనే స్టార్ హీరోగా ఎదిగాడు. ఇదిలావుంటే నేడు ఈ స్టార్ హీరో పుట్టిన రోజు. ఇవాళ 'హృతిక్ రోషన్' తన 50వ పుట్టిన రోజు జరుపుకుంటుండటంతో ప్రపంచ వ్యాప్తంగా వున్న ఆయన అభిమానులు, పలువురు సినీ తారలు, వివిధ రంగాల ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక ప్రస్తుతం హృతిక్ ఫైటర్ అనే సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే హృతిక్ పుట్టినరోజు సందర్భంగా సిద్ధార్థ్ ఆనంద్ ట్విట్టర్ వేదికగా స్పెషల్ విషెస్ తెలిపాడు."నీ బిగ్ డే రోజు నా విషెస్ తో పాటు చిన్న థాంక్యూ. 10 సంవత్సరాల కింద మనం ఈ ప్రయాణం మొదలుపెట్టినం. చాలా తక్కువ మంది మాత్రమే నన్ను నమ్మారు. అందులో మీరు ఒకరు. ఆ తర్వాత జీవితం చాలా మారిపోయింది. నేను నీకు థాంక్యూ చెప్పినట్లు ఎప్పుడు గుర్తులేదు. ప్రతి చిన్న అలాగే పెద్ద విషయాలకు థాంక్యూ. నీకు చాలా మంచి మనసు ఉంది. నీ గురించి తెలిసిన వాళ్లు ఆ అప్యాయత కోరుకుంటారు. ఈరోజు నేను మీకు మంచి ఆరోగ్యం, అపరిమితమైన ఆనందం, అద్భుతమైన విజయం కలగాలని కోరుకుంటున్నాను. నాకు కూడా చిన్న కోరిక మనం ఇలాగే కలిసి ప్రయాణం చేయాలని" అంటూ సిద్ధార్థ్ ఆనంద్ రాసుకోచ్చాడు.

సినీ పరిశ్రమలో విషాదం.. దర్శకుడు విను కన్నుమూత

భారతీయ సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ మళయాల దర్శకుడు విను (69) కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా ఆయన ఆరోగ్య సంబంత సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన కోయంబత్తూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దర్శకుడు విను చాలా కాలంగా ఉదర సంబంధిత వ్యాధితో బాధపడుతూ.. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. మరో దర్శకుడు సురేష్‌తో కలిసి విను 'మంగళం వీట్టిల్ మానసేశ్వరి గుప్తా' చిత్రానికి తొలిసారిగా దర్శకత్వం వహించారు. ఇందులో వాణీ విశ్వనాథ్, జయరామ్ ప్రధాన పాత్రలు పోషించారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ప్రశంసలు అందుకున్నది. ఆ తర్వాత సురేశ్-వినుగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత ఇద్దరు కలిసి 'కుశృతికాటు'కి దర్శకత్వం వహించారు.మనోజ్ కె జయన్ ప్రధాన పాత్రలో నటించిన 'కణిచుకులంగరైల్ సీబీఐ'లో సురేష్-విను చివరిగా పనిచేశారు. అలాగే విను పలు చిత్రాలకు గాత్రదానం చేశారు. వినుకు భార్య అనురాధ రాధాకృష్ణన్, పిల్లలు నిమిశ్, మోనికా ఉన్నారు. కోయంబత్తూరులోని సింగనల్లూర్ శ్మశానవాటికలో గురువారం ఉదయం 10.30 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు నివాళులర్పించారు.

ఆమెతో పోల్చితే ఆనందమే!

'నా సామిరంగ' చిత్రం తెలుగులో తనకు మంచి బ్రేక్‌నిస్తుందని చెప్పింది కన్నడ భామ ఆషిక రంగనాథ్. నాగార్జున కథానాయకుడిగా విజయ్ బిన్ని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ 'నాగార్జున వంటి అగ్ర హీరోతో తెరను పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నేను పల్లెటూరి అమ్మాయి వరాలు పాత్రలో కనిపిస్తా. తను స్వతంత్ర్య భావాలు కలిగిన అమ్మాయి. సాధారణంగా గ్రామీణ నేపథ్య సినిమాల్లోని కథానాయికలు సున్నిత వ్యక్తిత్వంతో కనిపిస్తారు. కానీ వరాలు అలాంటి అమ్మాయి కాదు. తను ఓ ధిక్కార స్వభావి.సినిమా చూసిన తర్వాత 'అమ్మాయంటే ఇలాగే ఉండాలి' అనుకుంటారు. కథానుగుణంగా నాగార్జునగారికి, నాకు మధ్య మంచి రొమాంటిక్ సీన్స్ ఉంటాయి. కన్నడ, తెలుగు సంప్రదాయాలు ఒకేలా ఉంటాయి. అందుకే ఇక్కడి ఇండస్ట్రీ చాలా సౌకర్యంగా అనిపిస్తున్నది. నాకు సీనియర్ నాయిక అనుష్క అంటే చాలా ఇష్టం. నన్ను కొందరు జూనియర్ అనుష్క అని పిలుస్తుంటారు. అలాంటి గొప్ప నటితో పోల్చడం నాకు ఆనందమే (నవ్వుతూ). గ్లామర్‌తో పాటు అభినయానికి ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయాలనుకుంటున్నా. అలాగే పీరియాడిక్ ఫిల్మ్ చేయాలనుంది. ఏదో ఒకరోజు రాజమౌళిగారి సినిమాలో నటించాలని బలంగా కోరుకుంటున్నా' అని చెప్పింది.

విజయ్ సేతుపతి, కత్రినా కైఫ్ 'మేరీ క్రిస్మస్' తెలుగు ట్రైలర్ రిలీజ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి, బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ కథనాయికగా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'మేరీ క్రిస్మస్'. బద్లాపూర్, అంధధూన్ సినిమాల ఫేమ్ శ్రీరామ్ రాఘవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తమిళంతో పాటు హిందీ ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ తెలుగు ట్రైలర్ విడుదల చేశారు.ఈ ప్రపంచం మొదలు అయినప్పటి నుంచి మనం ఒక క్షణం కోసం ఎదురుచూస్తున్నాం. ఆ క్షణం ఎప్పుడైతే మనదాకా వస్తుందో అప్పుడు అర్ధమవుతుంది. మన ఇంనేండ్ల జీవితంలో ఎదురుచూస్తుంది ఆ క్షణం కోసమే అని బ్యాక్ గ్రౌండ్ వాయిస్‌తో ట్రైలర్ మొదలవుతుంది. ఈ ట్రైలర్ గమనిస్తే.. సినిమా మొత్తం క్రిస్మస్ పండుగ చుట్టూ తిరుగుతుండగా.. విజయ్, కత్రినా పాత్రలు ఇమాజినరీ లోకంలో మాట్లాడుతున్నట్లు, ఏదో దాస్తున్నట్లు సస్పెన్స్ థ్రిల్లర్‌గా సాగింది.

రజినీకాంత్ 'లాల్ సలామ్' వాయిదా..

జైలర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'లాల్‌సలామ్'. రజినీ కూతురు ఐశ్వర్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుంది. విష్ణువిశాల్, విక్రాంత్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే ఈ సినిమాను మొదట సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు జరుగుతుండగా.. మూవీలో రజనీకాంత్‌కి సంబంధించిన కొన్ని సన్నివేశాలు హార్డ్ డిస్క్‌లో కనిపించకుండా పోయాయని అనే వార్తలు బయటికి వచ్చాయి. దీంతో ఆ సీన్స్ రీ షూట్ చేస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించనప్పటికి తాజాగా విడుదల తేదీ వాయిదా వేసుకుంది.

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
6 9 TV తెలుగు
తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక
అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.
వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616
email:
telanganaveenaofficial@gmail.com
Website:
https://telanganaveena.com/

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written